బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

# ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్
# హింధూ గ్రంధాల్లో

రచయిత

ఇబ్నె అక్బర్ అల్‌ఆజమీ

అనువాదం

ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ

# విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| | తొలి పలుకు | – | 9 |
| | మనవి | – | 15 |
| 1. | వేదాల్లో నరాషన్స్ | – | 17 |
| 2. | నరాషన్స్ మరియు అతని ప్రత్యేకతలు | – | 18 |
| 3. | మొదటి మంత్రము | – | 22 |
| 4. | రెండవ మంత్రము | – | 27 |
| 5. | మూడవ మంత్రము | – | 30 |
| 6. | నాల్గవ మంత్రము | – | 33 |
| 7. | అయిదవ మంత్రము | – | 35 |
| 8. | ఆరవ మంత్రము | – | 38 |
| 9. | ఏడవ మంత్రము | – | 39 |
| 10. | ఎనిమిదవ మంత్రము | – | 40 |
| 11. | తొమ్మిదవ మంత్రము | – | 42 |
| 12. | పదవ మంత్రము | – | 42 |
| 13. | పదకొండవ మంత్రము | – | 44 |
| 14. | పన్నెండవ మంత్రము | – | 46 |
| 15. | పదమూడవ మంత్రము | – | 47 |
| 16. | పధ్నాల్గవ మంత్రము | – | 47 |



Mohammed Zakir Oomeri, B.A.,
Telugu Speaker & Translator, 9866752878

17. హింధూ వేదాల్లో ప్రవక్త (స) గారి జననం నుండి మక్కా విజయం వరకు గల ఉత్తమ గుణాలు. - 60
18. కల్కి అవతారం మరియు అతని ప్రత్యేకతలు - 61
19. కల్కి అవతారుని పేరు - 61
20. కల్కి అవతారుని తల్లిదండ్రుల పేర్లు - 62
21. జనన ప్రదేశం మరియు వంశము - 62
22. పుట్టిన తేదీ - 64
23. కల్కి అవతారుని కాలం - 64
24. కల్కి అవతారుని తల్లిదండ్రుల మరణము - 65
25. వివాహము మరియు భార్య - 65
26. కల్కి అవతారుడు కొండ గుహలో ఒక దైవదూత ద్వారా జ్ఞానం పొందును. - 66
27. కల్కి అవతారుని సందేశం, కష్టాలు,వలసపోవుట తిరిగి వచ్చుట మరియు మక్కా విజయము - 66
28. బు(రాఖ్ (వాహనము) మరియు మేరాజ్ - 67
29. కల్కి అవతారుడు కరవాలం ఎత్తి దుర్మార్గులు, నాస్తికులు మరియు ధర్మ విరోధులతో యుద్ధం చేయును. - 68
30. యుద్ధంలో దైవ దూతల ద్వారా సహాయం - 69
31. నలుగురు ఖలీఫాల ద్వారా సమర్ధణ - 70



32. ప్రపంచ నాయకత్వం - 71
33. కల్కి అవతారుని ద్వారా దైవదౌత్యం సమాప్తం - 72
34. కల్కి అవతారుని అందచందాలు - 73
35. కల్కి అవతారుని శరీరం పరిమళ భరితం - 74
36. కల్కి మూర్తి సద్గుణ సంపన్నుడు - 75
37. అగోచర విషయాలు తెలుసుకొని వాటి గురించి తెలుపుట - 77
38. ఉన్నత వంశం - 78
39. మనోవాంఛలపై అదుపు - 78
40. దైవ ధౌత్య సందేశం - 79
41. బలమైన శరీరం కలిగి ఉండుట - 79
42. తక్కువగా మాట్లాడుట - 79
43. దాన ధర్మాలు - 80
44. వివేకం మరియు ముందుచూపు - 80
45. కల్కిమూర్తి ప్రత్యేకతల సారాంశము - 80

## తొలిపలుకు

దైవప్రవక్తకు సంబంధించిన భాష్యాలు శుభ వార్తలు తౌరాత్ మరియు బైబిలు గ్రంధాల్లో ఉన్నాయి. యూదులు మరియు క్రైస్తవులు తమ తమ గ్రంధాల్లో మార్పులు చేర్పులు చేసి వేసారు. ఇంత జరిగినా వాటిలో ఈ శుభవార్తలు ఇప్పటికీ ఉన్నాయి. ముస్లిమ్ పండితుల ద్వారా తెలుసుకున్న యూదులు క్రైస్తవులు ఇస్లాం యొక్క వాస్తవికతను తెలుసుకుంటారు మరియు వారిలో న్యాయ శీలురు, సత్యవంతులు సత్యాన్ని తెలుసుకున్న వెంటనే ఇస్లాం పరిధిలోనికి ప్రవేశిస్తారు.

ఈ పుస్తకం యొక్క అంశం కూడా ఇదే కాని ఇందులో ప్రస్తావించిన శుభవార్తలు, భవిష్య వాక్కులు హిందూ వేదాల నుండి తీసుకోవడం జరిగింది అయితే ఇక్కడ హిందువుల గ్రంధాలు కూడా దైవ గ్రంధాలు అనే ఒక ప్రశ్న వస్తుంది. దీనికి సమాధానం ఏమిటంటే ఖుర్‌ఆన్ తౌరాత్ మరియు బైబిలు గ్రంధాల గురించి ప్రస్తావించింది వీటిని విశ్వసించడం కూడా ఈమాన్ యొక్క భాగమే, అయితే ఇతర చాలా గ్రంధాలు అవి దైవగ్రంధాలు అయినప్పటికీ అల్లాహ్ వాటిని గురించి ప్రస్తావించ లేదు. ఎలాగైతే కొంతమంది ప్రవక్తల గురించి అల్లాహ్ ప్రస్తావించాడు ఇంకా చాలా మంది ప్రవక్తల గురించి ప్రస్తావించలేదు. వారిలో ఎవరి పేరు వచ్చినా వారు దైవ ప్రవక్త అయి ఉంటారని మనం భావిస్తాము.

అంటే మనం వారు దైవ ప్రవక్తకారని నిరాకరించము మరియు అవునని పూర్తిగా విశ్వసించం ఒక ఒక హిందూ సోదరునితో కలిసాను. అతను ఇలా అన్నాడు మా వేదాలు ఆదమ్ అలైహిస్సలామ్ భూమి పై వచ్చినపుడు అవతరించబడ్డాయి''.



ఏది ఏమైనా అది అతని నమ్మకం. అయితే చరిత్రకారులు హిందువుల వేదాలు ఇబ్రాహీమ్ (అ.స) కన్నా ముందు కాలం నాటివి అని అంటున్నారు. ఇంత పురాతనమైనవైతే అవి దైవ గ్రంధాలు అయి ఉండవచ్చు. కాని ఈ ధార్మన్ని అవలంభించేవారు తరువాత కాలంలో మార్పులు చేర్పులు చేసివేసారు. మరియు ప్రవక్త గురించి అల్లాహ్ తఆలా ఖుర్‌ఆన్‌లో ఇలా ఉపదేశిస్తున్నారు.

اِنَّا اَرْسَلْنَاكَ بَشِيْرًا وَنَذِيْرًا وَاِنْ مِّنْ اُمَّةٍ اِلاَّ خَلاَ فِيْهَا نَذِيْرٌ ۞ (فاطر

''మేము నిన్ను సత్యంతో పంపాము శుభవార్త ఇచ్చేవానిగా భయపెట్టేవానిగా జేసి, హెచ్చరిక చేసేవాడెవ్వడూ రాని జాతి ఏదీ లేదు.'' (ఫాతిర్ 24) ఇదే విధంగా ఇంకోచోట ఇలా ఉపదేశిస్తున్నారు.

''నీవు కేవలం హెచ్చరించేవాడివి మాత్రమే. ప్రతి జాతి కొరకూ ఒక మార్గ దర్శకుడు ఉన్నాడు. | اِنَّمَا اَنْتَ مُنْذِرٌ وَلِكُلِّ قَوْمٍ هَادٍ ۞ (الرعد 7)

ఆలోచించండి ! ప్రతి జాతిలో ఒక మార్గ దర్శకుడు వచ్చాడు, అని ఖుర్‌ఆన్ తెలుపుతుంది. కొన్ని రోజుల క్రితం ఒక కెనడా వ్యక్తి నా వద్దకు వచ్చాడు. అతను ఇలా అన్నాడు. కెనడా స్థానికులు ఒక ప్రత్యేక ప్రవక్తను అనుసరిస్తున్నారు. ఈ ప్రవక్త చివరి ప్రవక్త కన్నా చాలా ముందు వచ్చి ఉన్నాడు. అతని పేరు ''గ్లూస్కాప్'' ఉండేది. ఇతని పై ఒక పుస్తకం కూడా అవతరించింది అది ఇప్పటివరకు అతని వద్ద ఉంది. వారు దాన్ని సంవత్సరానికొకసారి పూర్తిగా పఠిస్తారు. మరియు వాళ్ళు తూర్పువైపు తిరిగి చేతులేత్తి ప్రార్థిస్తారు.

ఒక్క దేవున్నే ఆరాధిస్తారు. వారి మత గ్రంథంలో వ్యాపారం, వివాహం, జీవన్మరణాల మరియు ఇతర విషయాల గురించి ఆదేశాలు ఇవ్వబడ్డాయి. వారి స్త్రీలు ముఖం తప్ప తమ శరీరాన్నంతా కప్పి ఉంచుతారు. మగవారు భూజల వరకు పొడవైన వెంట్రుకలు ఉంచుతారు. ప్రతి మానవుని భుజాలపై కనిపించని ఇద్దరు దూతలు ఉంటారు. వారు పాపపుణ్యాలను నోట్ చేస్తారు. ఇదే విధంగా వీరు జంతువులను దేవుని పేరుతో జబహ్ చేస్తారు. ప్రతి పని దేవున్ని ప్రార్థించి ప్రారంభిస్తారు. జంతువుల చిత్రాలను వెయ్యరు. అది వారి వద్ద నిషిద్ధం, భగవంతుడు తప్ప ఇతరులు ఆరాధనకు అర్హులుకారని నమ్ముతారు. వీరి వద్ద సంగీతం నిషిద్ధం డప్పులు వాయించవచ్చు. దాని ఒక వైపు చర్మం తగిలించబడి ఉంటుంది. వీరు ఒక పెద్ద పళ్ళెంలో అందరూ కలిసి తింటారు. వీరు ప్రార్థన చేసినప్పుడు పంక్తులలో ఉంటారు. పంక్తుల మధ్య ఖాళీ స్థలాన్ని ఉంచరు ఎందుకంటే ఖాళీగా ఉంచితే షైతాన్ ప్రవేశిస్తాడు. ఇవన్నీ అల్లాహ్‌కి తెలుసు ఈ జాతి యొక్క సిద్దాంతాలు ఇస్లాంకు అనుగుణంగా ఉన్నాయి. ఇంకా మా ప్రవక్త మాకు ''తూర్పు వైపు చూస్తూ ఉండండి అక్కడి నుండి ఒక వ్యక్తి వస్తాడని మరియు అతను ఈ ఆదేశాలే ఇస్తాడని తెలిపి ఉన్నాడని అంటున్నారు.

పాఠకులారా ! పై ఆదేశాలు మన ప్రవక్త ముహమ్మద్ ఇవ్వలేదా ? మేము చెప్పేదేమిటంటే అల్లాహ్ తఆలా ప్రతి జాతిలో ప్రవక్తను అవతరింపజేస్తాడు గ్రంధాలు కూడా అవతరింపజేసాడు. ఖుర్‌ఆన్ లో ప్రస్తావన లేని వారి ఆ ఆదేశాలు ఇస్లాం కి అనుగుణంగా ఉండటం వల్ల అవి కూడా దైవ గ్రంధాలుగా మనం నమ్ముతాము. ఏది ఏమైనా మేము ఆ గ్రంధాల ఆదేశాలను వారి ముందు పెడుతున్నాము. చూడండి మీ గ్రంధాలు కూడా అంతిమ ప్రవక్త ప్రస్తావనతో నిండి ఉన్నాయి. అందువల్ల రండీ ఆ ప్రవక్తను అనుసరించండి.



ఇబ్నె అక్బర్ అల్‌ఆజమీ ఈ విషయం వైపునకే పిలుపునిచ్చారు. మరియు శ్రమించి వాస్తవాల వైపుకు పిలుపునిచ్చారు. అల్లాహ్ తఆలా ఖుర్‌ఆన్ లో వివరించిన సందేశ ప్రచార పద్ధతి ననుసరించే బోధించారు.

وَإِذْ قَالَ عِيسَى ابْنُ مَرْيَمَ يَا بَنِي إِسْرَائِيلَ إِنِّي رَسُولُ اللَّهِ إِلَيْكُم مُّصَدِّقًا
لِّمَا بَيْنَ يَدَيَّ مِنَ التَّوْرَاةِ وَمُبَشِّرًا بِرَسُولٍ يَأْتِي مِن بَعْدِي اسْمُهُ أَحْمَدُ ۖ فَلَمَّا
جَاءَهُم بِالْبَيِّنَاتِ قَالُوا هَٰذَا سِحْرٌ مُّبِينٌ ۝ (الصف: 6)

మర్యమ్ కుమారుడు ఈసా అనిన మాటలను జ్ఞాపకం తెచ్చుకో ''ఓ ఇస్రాయీల్ సంతతి వారలారా ! నేను మీవద్దకు అల్లాహ్ చే పంపబడిన సందేశహరుణ్ణి, నాకు పూర్వం వచ్చిన తౌరాత్ గ్రంధాన్ని ధృవపరుస్తున్నాను. నా తరువాత అహ్మద్ అనే ప్రవక్త రాబోతున్నాడు అనే శుభవార్తను అందజేస్తున్నాను. అయితే ముహమ్మద్ వారి వద్దకు స్పష్టమైన సూచనలను తెచ్చినప్పుడు వారు ఇది పూర్తిగా మోసమే అని అన్నారు.''

మేము హిందూ సోదరులతో అంతిమ ప్రవక్తను తిరస్కరించిన వారుగా కాకూడదని కోరుకుంటున్నాము. మీ గ్రంధాలలోని పద్యాలను మీ శాస్త్రవేత్త అయిన వేద ప్రకాశ్ కనుగొన్న వాటిని ఇబ్నె అక్బర్ అల్ ఆజమీ మీ ముందు సమర్పిస్తున్నారు. అందువల్ల మీ గ్రంధాల వాక్యాలే అనుసరించండి. ఇదే విధంగా ముస్లిం సోదరులు కూడా ఈ పుస్తకాన్ని హిందూ సోదరుల్లో వ్యాపింప జేయండి వారిలో ఇస్లాం సందేశ ప్రచారం చేసి తమ భాధ్యతను నిర్వర్తించగలరు.

పుస్తకం చివరన నేను మౌలానా సనా ఉల్లాహ్ అమృత్‌సరీ గారి వ్యాసాన్ని కూడా పొందుపరిచాను. నన్ను ఈ పుస్తకం ప్రచురించే భాగ్యాన్ని ప్రసాదించిన దైవానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. నా గురించి ప్రార్థించాలని మిత్రులకు మనవి చేసుకుంటున్నాను.

ఆమీన్

మీ సోదరుడు
అమీర్ హమ్‌జా

## మనవి

అల్లాహ్ దయ వల్ల కొన్ని రోజుల క్రితం ఇస్లామేతర గ్రంధాల్లో ముహమ్మద్ (స) కు సంబంధించిన శుభవార్తలు, భాష్యాలు ఒక చోట చేర్చి సంకలనం చేయటం ప్రారంభించాను. నా దృష్టి ఎలాంటి జాతుల పై పడిందంటే వాటిని గురించి అరబ్బులకు ఏ మాత్రం జ్ఞానం లేదు. అంతేకాదు. వాళ్ళ గ్రంధాలను అరబ్బులు చదివే పరిస్థితిలో లేరు ఆ తరువాత భౌద్ధమతం, హిందూమతం మరియు పారసీ గ్రంధాల నుండి భాష్యాలు శుభవార్తలు ఒక చోట చేర్చబడ్డాయి మరియు ఎలాంటి పక్షపాతం చూపకుండా వాటి వివరణ, వ్యాఖ్యానం కూడా పూర్తి చేయబడ్డాయి. కాని ఆ తరువాత ఆ పని చీకటి గదిలో ఒక మూల వేయబడింది.

ఈ శుభవార్తలు, భాష్యాలు పట్టపగలు సూర్యునిలా వివరంగా ఉండేవి. అందువల్ల మాటి మాటికి ఈ కార్యం గురించి దీన్ని ఉర్దూలో అనువదించి ఇండియా మరియు పాకిస్తాన్ లలో ఉన్న ముస్లిముల విశ్వాసాన్ని అధికం చేయాలని మరియు ఎవరైనా హిందీలో అనువాదం చేసి ఇస్లాం ప్రచార బాధ్యత నిర్వర్తించగలరనే ఆలోచన నా మనసులో కాని తీరిక లేక.

ఈ కార్యాన్ని కొన్ని సంవత్సరాల పాటు కార్యరూపం దాల్చలేదు. కాని మళ్ళీ అల్లాహ్ దయ వల్ల దావహ్ మాస పత్రిక సంపాదకులు గౌరవనీయులైన అమీర్ హమ్జా గారి ప్రోత్సాహం వల్ల మరచిపోయిన బాధ్యత గుర్తొచ్చింది. అల్లాహ్ దయ వల్ల స్వల్ప శ్రమ వల్లనే అనువాదం, సంకలనం యొక్క కార్యం పూర్తయింది.



ఇస్లాం సందేశ ప్రచారంలో నిమగ్నమయి ఉన్న సోదరులు ఉర్దూభాష తెలిసిన హిందూ సోదరులను ఈ పుస్తక పఠనం పై ప్రోత్సహించాలి. ఎవరైనా ముస్లిమేతరుడు దీన్ని చదివి సత్యాన్ని స్వీకరిస్తే అంతకంటే అదృష్టం ఏముంది?

అల్లాహ్ తఆలా రచయితను, ప్రకాశకులను, పాఠకులను దీని ద్వారా లాభం పొందే వారిని భూలోకంలో సాఫల్యం పరలోకంలో మోక్షం ప్రసాదించుగాక.

ఆమీన్

ఇబ్నె అక్బర్ అల్ఆజమీ

**12-9-1997**

# వేదాల్లో నరాషన్స్

హిందూమతం భారతదేశం, పాకిస్తాన్ మరియు బంగ్లాదేశ్‌లలో ప్రముఖ మతాల్లో గల ప్రాచీన మతం, భారతదేశంలో హిందూ మతాన్ని ఆచరించే వారు అధిక సంఖ్యలో ఉన్నారు, కాని ఈ ధర్మం కొన్ని విషయాల్లో ఇతర మతాల కన్నా వేరుగా ఉంది. ఈ ధర్మం యొక్క స్థాపకుడు, మూల పురుషుడు ఎవరనేది ఏ మాత్రం తెలీదు. ఇది ఎప్పుడు ప్రారంభమయింది ? దీన్ని ఆచరించే వారిని హిందువని ఎందుకంటారు ? అంతేకాక దీని మూల గ్రంథం విషయంలో కూడా అనుమానాలు ఉన్నాయి. దీన్ని గురించి వివరించటం కూడా కష్టమైన పనే. ఇందులో ఉన్న అనేక విషయాల వల మనం దీన్ని దైవ గ్రంథంగా, దైవవాణిగా భావించగలం. మన ప్రవక్త ముహమ్మద్ (స) గురించి హిందూ గ్రంథాల్లో భాష్యాలు శుభవార్తలు అనేకం ఉన్నాయి. ఇందులో భాష్యాలు, శుభవార్తలకు ఒక ప్రత్యేకత ఉంది. వీటి సంబంధం ఏ వ్యక్తిలో ఉంటుందో అతని పేరు ప్రస్తావించినా ప్రస్తావించకపోయినా వాటి సూచనలు ప్రత్యేకతలు ఆ విషయాన్ని వివరంగా ప్రస్తావిస్తాయి. అవి ఆ విషయాన్ని గురించి వాటి రూపురేఖలు ప్రజల ముందు పెడితే ఎలాంటి అనుమానం, సంకోచం లేకుండా వాటిని నమ్మడం తప్పనిసరి అవుతుంది. ముహమ్మద్ ప్రవక్త (స) గురించి హిందూ గ్రంధాల్లో ఉన్న వివరణ, భాష్యాలు, శుభవార్తల్లో ఈ రెండు విషయాలు.

గోచరిస్తాయి. అంటే ముహమ్మద్ ప్రవక్త పేరు కూడా ప్రస్తావించబడింది. మరియు అతని గుణాలు, ప్రత్యేకతలు కూడా ప్రస్తావించబడ్డాయి. ఈ గుణాలు ప్రత్యేకతలు అతని తప్ప ఇంకొకరివి కాలేవు. దీని ఆధారంగా ఈ భాష్యాలు శుభవార్తలు గల వ్యక్తి ఒక్క ప్రవక్త (స) మాత్రమే కాగలరు. ఈ నా మనవి తరువాత ఆ భాష్యాలు, శుభవార్తల గురించి ఆలోచిద్దాం.



## నరాషన్స్ మరియు అతని ప్రత్యేకతలు

వేదం హిందూ ధర్మానికి మూల గ్రంథం. వేదాలు నాలుగు ఉన్నాయి. (1) ఋగ్వేదం (2) యజుర్వేదం (3) సామవేదం (4) అధర్వణ వేదం. ఈ వేదాల్లో ప్రత్యేకంగా ఋగ్వేదం మహా పురుషుల గురించి ప్రస్తావిస్తుంది. అందులో దేవతలు, మనుషులు ఎవరైనా కావచ్చు. వారి గురించి ప్రస్తావిస్తుంది. వారి సూచనలు ప్రత్యేకతలను ప్రస్తావిస్తుంది. వారి సూచనలు ప్రత్యేకతలను ప్రస్తావిస్తుంది. ఒక్కోసారి ఆపదల, కష్టాల గురించి వివరిస్తుంది. ఇవన్నీ ఒక్కోసారి మంత్రాల రూపంలో ఉంటాయి. ఒక్కసారి సంక్షిప్తంగా ఉంటాయి. అంటే ఒకటికి రెండు మంత్రాలలో ముగుస్తుంది. వేరే విషయం ప్రారంభమవుతుంది. నరాషన్స్ ప్రస్తావన నాలుగు వేదాల్లో కూడా ఉంది. కాని అన్నిటికంటే వివరంగా అధర్వణవేదం లో ఉంది. అందువల్ల అన్నిటికంటే ముందు దాని గురించే మాట్లాడుదాం.

इदं जना उप श्रुत नराशंस स्तविष्यते ।

षष्टिं सहस्रा नवतिं च कौरम आ रुशमेषु दद्महे ॥ १ ॥

उष्ट्रा यस्य प्रवाहिणो वधूमन्तो द्विर्दश ।

वर्ष्मा रथस्य नि जिहीडते दिव ईषमाणा उपस्पृशः ॥ २ ॥

एष इषाय मामहे शतं निष्कान् दश स्रजः ।

त्रीणि शतान्यर्वतां सहस्रा दश गोनाम् ॥ ३ ॥

वच्यस्व रेभ वच्यस्व वृक्षे न पक्वे शकुनः ।

ओष्ठे जिह्वा चर्चरीति क्षुरो न भुरिजोरिव ॥ ४ ॥

प्र रेभासो मनीषा वृषा गाव इवेरते ।

अमोत पुत्रका एषाममोत गा इवासते ॥ ५ ॥

प्र रेभ धियं भरस्व गोविदं वसुविदम् ।

देवत्रेमां वाचं कृधीषुं न वीरो अस्ता ॥ ६ ॥

राज्ञो विश्वजनीनस्य यो देवोमर्त्यां अति ।

वैश्वानरस्य सुष्टुतिमा शृणोता परिक्षितः ॥ ७ ॥

परिच्छिन्नः क्षेममकरोत्तम आसनमाचरन् ।

कुलायं कृण्वन् कौरव्यः पतिर्वदति जायया ॥ ८ ॥

कतरत त आ हराणि दधि मन्थां परिस्रुतम् ।

जाया पतिं वि पृच्छति राष्ट्रे राज्ञः परिक्षितः ॥ ९ ॥

अभीव स्वः प्रजिहीते यवः पक्वः परा बिलम् ।

जनः स भद्रमेधते राष्ट्रे राज्ञः परिक्षितः ॥ १० ॥

इन्द्रः कारुमबूबुधदुत्तिष्ठ वि चरा जनम् ।

ममेदुग्रस्य चर्कृधि सर्व इत ते पृणादरिः ॥ ११



इह गावः प्रजायध्वमिहाश्वा इह पूरुषाः ।

इहो सहस्रदक्षिणोपी पूषा नि षीदति ॥ १२ ॥

मोमा इन्द्र गावोरिषन् मो आसां गोपती रिषत ।

मासाममित्रयुर्जन इन्द्र मा स्तेन ईषत ॥ १३ ॥

उप नरं नोनुमसि सूक्तेन वचसा वयं भद्रेण वचसा वयम् ।

वनो दधिध्व नो गिरो न रिष्येम कदाचन ॥ १४ ॥

ఇవి మొత్తం 14 మంత్రాలు ఉన్నాయి. ఇవి అధర్వన వేదం కాండం 20 సూక్తి 127 మంత్రం నుండి 14 వరకు ఉన్నాయి. మొదటి వాటిని వరుసగా ప్రస్తావించడం జరుగుతుంది. ఆ తరువాత వాటి అర్థం సూచనలు వివరంగా పేర్కొనబడతాయి.

అనువాదం ఇలా వుంది. –

1. ప్రజలారా వినండి ! నరాషన్స్ గురించి తెలుపబడుతుంది. మేము ఆ వలసపోయేవాని, శాంతి ప్రదాతని 60, 090 శత్రువుల మధ్య సురక్షితంగా ఉంచుదుము.

2. ఒంటే అతనికి వాహనంగా ఉంటుంది. మరియు అతనికి 12 మంది భార్యలు ఉంటారు. అతని స్థానం చాలా ఉన్నతంగా ఉంటుంది. మరియు అతని వాహనం వేగగామిగా ఉంటుంది, అది ఆకాశం వరకు వెళ్లి వస్తుంది.

3. అతను ''మొమిన్'' రుషికి 100 అష్రఫీలు, పదిహారాలు, మూడువందల గుర్రాలు మరియు 10,00C ఆవులు ప్రసాదించును.

4. సందేశ ప్రచారం చేయి ! ఓ ముహమ్మద్ ప్రచారం చేయి, పళ్ళు ఉన్న చెట్టు పై పిచ్చుకలు పలికేలా. నీ నాలుక మరియు నీ రెండు పెదాలు కత్తెరలా పని చేస్తాయి.

5. స్తోత్రం పలికేవారు తమ స్తోత్రాలలో, ప్రార్థన చేసేవారు తమ ప్రార్థనతో బలమైన ఆంబోతులా యుద్ధాల్లోకి వెళ్తారు. మరియు వారి సంతానం తమ ఇండ్లలో ఒక ఆవు తమ స్థానంలో ఉన్నట్లు సురక్షితంగా ఉంటారు.

6. ఓ ముహమ్మద్ ! ఈ వివేకవంతమైన గ్రంధాన్ని గట్టిగా పట్టుకో ఇది ధన ధాన్యాలకు మూలం మరియు దాన్ని భయభక్తుల వరకు అందజెయ్యి ఒక వీరుడు గురి చూసి బాణం వేసినట్లు.

7. ఆ ప్రపంచ నాయకుడు ఒక దైవదూత, అందరికంటే ఉన్నతమైనవాడు. ప్రజలందరికీ మార్గదర్శి మరియు అన్ని జాతులలో ప్రముఖుడు అతని గొప్పతనాన్ని కొనియాడండి.

8. ఆ ప్రఖ్యాత వ్యక్తి గృహ నిర్మాణ సమయంలో ప్రభుత్వం లేదా న్యాస్థానం చేబట్టినవెంటనే అన్నివైపులా శాంతి బద్రతలు వ్యాపించాయి. ఈ విషయాన్ని ప్రతి భర్త తన భార్యతో ప్రస్తావిస్తూ ఉండేవాడు.

9. ఆ ప్రఖ్యాతవ్యక్తి ప్రభుత్వంలో ఒక భార్య తన భర్తతో ఇలా అడుగుతుంది. ''మీ కోసం ఏం తెమ్మంటారు. అలస్సియా ఏదైనా ఉద్రేకాన్ని చే పానియమా?

10. పండే గింజ గోతిలో నుండి బయటపడి ఆకాశం వరకు వెళ్తాడు. ఆ ప్రఖ్యాత వ్యక్తి పాలనలో మానవుడు దైవ భీతి మరియు సత్కార్యాలల్లో అభివృద్ధి చెందుతాడు.

11. అల్లాహ్ అహ్మద్‌ని మేల్కొలిపాడు ! ప్రజల వద్దకు వెళ్ళు నా స్తోత్రాలు పఠించు నిశ్చయంగా నేనే ఆధిక్యంగల వాణ్ణి నేను నీకు అనుగ్రహాలు ప్రసాదించుదును.



12. ఓ ఆవులు ! ఓ గుర్రాలు ! ఓ మానవులారా ! అభివృద్ధి పొందండి మరియు పెరగండి. ఎందుకంటే పేదల ఆధారం మరియు వేలాదిమందికి దానం చేసేవాడు ఇక్కడ ఉన్నాడు.

13. అలా కాదు ఓ ఆధిక్యత గల ప్రభువు ! ఈ ఆవులు నాశనం కాకూడదు. మరియు వారి కాపరి నాశనం కాకూడదు మరియు ఓ ఆధిక్యంగల ప్రభువు ! వారి శత్రువు మరియు బందిపోటు వారిపై ఆధిక్యం పొందరాదు.

14. మేము నీ గొప్పతనాన్ని మరియు గొప్ప గ్రంథం ద్వారా వినయ విధేయతలతో ఒక వీరుడిని పొగుడుతున్నాము. నీవు సంతోషంగా మా గీతాలను స్వీకరించు, మేము ఎప్పుడూ నాశనం లేదా నష్టానికి గురికాకుండా ఉండుటకు. మంత్రాలను అనువాదం తరువాత వాటి వివరణ మరియు సూచనల పై ఆలోచిద్దాం, ఈ సూచనలను విద్యావంతులు వెంటనే గ్రహించగలరు. కాని చాలా మంది వీటిని ఆశ్చర్యకరమైనవిగా భావిస్తారు. వాటి వివరణ కూడా వరుస క్రమంలో పేర్కోనబడుతుంది. దీనితో పాటు అనువాదం కూడా ఇవ్వబడుతుంది.

## మొదటి మంత్రం :

ప్రజలారా ! జాగ్రత్తగా వినండి ! నరాషంస్ పొగడబడును. మేము ఆ వలసపోయే వాని లేదా శాంతి స్థాపకుడిని **60,090** శత్రువుల మధ్య సురక్షితంగా ఉంచుదుము.

★ ''జాగ్రత్తగా వినండి'' అనే ఈ ఆజ్ఞ వేదాల్లో వేరే చోట్ల కానరాదు. దీని అర్థం ఏమిటంటే ఎవర్ని గురించి ఇక్కడ ప్రస్తావించబడుతుందో ఆ వ్యక్తి ఇతర వ్యక్తుల కన్నా ఉత్తముడు. గొప్పవాడు అని అర్థం.

★ నరాషన్స్ అనేది సంస్కృత పదం. ఇది రెండు పదాల మిశ్రమం. ఒక పదం ''నర్'' దీని అర్థం మానవుడు. అంటే ఈ పదాన్ని ఉపయోగించి ఇక్కడ ఏ

వ్యక్తిత్వం గురించి మాట్లాడటం జరుగుతుందో ఆ వ్యక్తి మానవుడు అని వివరించబడుతుంది. వేదాల్లో ఇతర వ్యక్తుల్లా దైవదూత లేదా జిన్ను ఏ మాత్రం కాదు.

రెండవ పదం ''నరాషన్స్' అంటే అధికంగా పొగడబడే వ్యక్తి '' అని అర్థం. అంటే నరాషన్స్ మరియు ముహమ్మద్‌ల యొక్క అర్థం ఒక్కటే. రెండు పదాల్లో ఎలాంటి వ్యత్యాసం లేదు. ఇది అరబీలో ఉంది. అది సంస్కృతంలో ఉంది. ఒకవేళ వేదాల్లో ఆ వ్యక్తి యొక్క వివరాలు ఇవ్వకుండా కేవలం అతని పేరును మాత్రమే ప్రస్తావించినప్పటికీ అది ముహమ్మద్ (స) గురించే అని తెలిసిపోయేది ఇంకా ఇలా పేర్కొనబడింది'' నరాషన్స్ పొగడబడును.

ముహమ్మద్ (స) గురించి ఎలా పొగడబడిందో దాని అంచనా వేయుట చాలా కష్టం. అతని జీవిత చరిత్ర మరియు అతని గొప్పతనాన్ని చాటే గ్రంథాలు, పుస్తకాలు అనేకం ఉన్నాయి. ముస్లిములే కాదు ముస్లిమేతరులు కూడా అతని గొప్పతనాన్ని కీర్తి ప్రతిష్టలపై ఎన్ని పుస్తకాలు రచించారంటే అన్ని తమ మతం యొక్క సందేశ హరుని గురించి కూడా దానిలో పదవ వంతు కూడా రచించలేదు. ఎందుకంటే వారి ప్రవక్తల గురించి వ్రాయటానికి వారి వద్ద ఎలాంటి ఆధారాలు లేవు. మూసా (అ) యూదులకు ఎంత మేలు చేసినప్పటికీ వారు ఎంతమాత్రం కృతజ్ఞత చూపలేదు.

క్రైస్తవుల వద్ద ఈసా (అ) యొక్క కొన్ని మహిమలు, ఉదాహరణలు, ప్రకటనలు, మరియు శిలువ పై ఎక్కించబడటం, ఆకాశం పై వెళ్ళటం వంటి అనుమానాస్పద సంఘటనలు తప్ప ఇంకేమీ లేవు. వాటిలో ప్రశంసలు తక్కువ కించపరచడం ఎక్కువ. హిందువుల్లో మహా పురుషుల వివరాలు అంతకన్నా కనుమరుగై ఉన్నాయి. ''నరాషన్స్ పొగడబడును'' ఎందుకంటే అధర్వణ వేదం రచనాకాలం వరకు నరాషన్స్ పంపబడలేదు. అధర్వన వేదం అనేది నాల్గవది మరియు చివరిది. ఇది మొదటి మూడు



వేదాల కన్నా చాలాకాలం తర్వాత రచించబడిందని శాస్త్రవేత్తలందరూ ఏకీభవించారు అన్నిటికంటే ముందు రచించబడిన వేదంలో సికందర్ కాలం నాటి మరియు ఆ తరువాత కాలపు మహాపురుషుల సంఘటనలు ప్రస్తావించబడి ఉన్నాయి. అన్నిటి కంటే మొదటిది మరియు పురాతనమైనది అయిన వేదం ఇంత పురాతనమైనది అయితే చివరి వేదం ఈసా (అ) తర్వాత కాలానికి చెందినది అనడంలో ఆశ్చర్యపడనక్కరలేదు. దీని ద్వారా నరాషన్స్ ఆవిర్భావం యొక్క కాలాన్ని గుర్తించవచ్చును.

★ ఈ మంత్రం యొక్క రెండవ భాగంలో నరాషన్స్‌ని కోరవ్ అనిపేర్కొనబడింది. కోరవ్ పదానికి రెండు అర్థాలు ఉన్నాయి. ఒకటి వలసపోయేవాడు ''రెండవది'' శాంతి స్థాపకుడు.'' వీటిలో ఏ అర్థం తీసుకున్నా అవి ముహమ్మద్ (స)కే వర్తిస్తాయి. వారు (స) మక్కా నుండి మదీనా కి వలసపోయారు. ఇది చరిత్రలో మరవలేని సంఘటన గా మిగిలింది.

ముహమ్మద్ (స) శాంతి ప్రదాతగా ఉండేవారు. ముహమ్మద్ (స) కి దైవదౌత్యం లభించినపుడు మదీనాలో ఔస్ మరియు ఖజ్‌రజ్ వంశాల మధ్య వంద సంవత్సరాల నుండి శతృత్వం ఉండేది. యుద్ధాలు జరుగుతూ వచ్చేవి. మరియు తూర్పు అరబ్బులలో బక్ర్ మరియు తగల్లుబ్‌ల మధ్య నలభై సంవత్సరాల నుండి యుద్ధాలు జరుగుతూ ఉండేవి. ఇందులో రెండు పక్షాల వారూ డబ్బైమంది మరణించారు. మధ్య అరబ్బులలో అబ్స్ మరియు జిబ్‌యాన్ ల మధ్య గట్టి శత్రుత్వం ఉండేది. యుద్ధాలు జరుగుతూ వచ్చెవి. మరియు తూర్పు అరబ్బులలో బక్ర్ మరియు తగల్లుబ్‌ల మధ్య నలభై సంవత్సరాల నుండి యుద్ధాలు జరుగుతూ ఉండేవి. ఇందులో రెండు పక్షాల వారూ డబ్బైమంది మరణించాండు. మధ్య అరబ్బులలో అబ్స్ మరియు జిబ్‌యాన్ ల మధ్య గట్టి శృత్వం ఉండేది. యమన్‌లో యూదు అధికారులు నజ్‌రాన్ క్రైస్తవులను సజీవ దహనం చేసివేసారు. దీనికి సమాధానంగా హబష్ క్రైస్తవులు యమన్‌ని ఆక్రమించుకొని అక్కడ రక్తపాతం సృష్టించారు. ఆ

తరువాత బైతుల్లాహ్ కూల్చివేతకు ప్రయత్నించారు. కాని దైవాగ్రహం వారిని శిక్షించింది. అదను చూచి పారిస్ వారు యమన్ ని ఆక్రమించారు. ప్రతి చోట యుద్ధాలు, కల్లోలాలు వ్యాపించి ఉండేవి. వివిధ జాతులు తమ నివాసాల్లో బందీ జీవితం గడిపేవారు. అయినా వారు తమను తాము రక్షించుకోలేక పోయేవారు. కేవలం నాలుగు నిషిద్ధ మాసాలు శాంతిమయంగా ఉండేవి. ఈ మాసాల్లో తమ పరిధిని దాటి ప్రయాణం చేసేవారు. ఈ స్వల్ప వ్యవధిలో కూడా యుద్ధాలకు దూరంగా ఉండటం వారికి కష్టంగా ఉండేది. కొన్ని మాసాలను వెనుకాముందు చేసి యుద్ధానికి అవకాశం కల్పించుకునేవారు.

ఈ కల్లోల సమయంలో ముహమ్మద్ (స) సందేశం వ్యాపించింద. ప్రజలు వారి పట్ల కూడా ఇదే విధంగా ప్రవర్తించారు. కాని ముహమ్మద్ (స) వారికి మంచితనంతో సమాధానమిచ్చారు. ఫలితంగా సౌదీ దేశం అంతా ఎనిమిది సంవత్సరాల కాలంలో శాంతి నిలయంగా మారిపోయింది. సంవత్సరాల తరబడి యుద్ధాలు చేస్తూ ఉండేవారు. అకస్మాత్తుగా పరస్పరం సోదరులుగా మారిపోయారు. పరస్పరం ప్రాణాలనర్పించటానికి పుణ్య కార్యంగా భావించసాగారు. బాటసారులను బందిపోటు దొంగలు దోచుకునేచోట స్త్రీలు ఒటరిగా ప్రయాణం చేయసాగారు. వారి వైపు కన్నెత్తి చూసేవారెవరూ ఉండేవారు కారు.

దైవప్రవక్తల్లో ముహమ్మద్ (స) తప్ప మరెవ్వరూ శాంతిని స్థాపించే ఘన కార్యం సాధించలేదు.

★ ఈ మంత్రం చివరిభాగంలో ఇలా కూడా చెప్పబడింది. ''అరవై వేల తొంభయి మంది శత్రువుల మధ్య అల్లాహ్ అతనికి రక్షణ కల్పిస్తాడు.''

ఇందులో శత్రువుల సంఖ్యను వివరంగా పేర్కొనడం జరిగింది. అంటే ఇది చాలా ప్రాముఖ్యత గల జోస్యం. వ్యాఖ్యానం చేసేవారు దీన్ని కనుక్కోడానికి



ముహమ్మద్ (స) పై దీన్ని అతికించడానికి వృద్ధులను స్త్రీలను, పిల్లలను అందరినీ గణన పరిధిలోకి తీసుకోవడం ఇది చాలా పొరపాటు. రక్షణ విషయం హత్యా ప్రయత్నం చేసిన శత్రువు నుండి మొదలవుతుంది. అందువల్ల స్త్రీలను, పిల్లలను, వృద్ధులను లెక్కించడం ఎంతమాత్రం సరికాదు. వారిని కలిపి కూడా మక్కా జనసంఖ్య ప్రస్తావించబడిన దానికి ఎంతమాత్రం సరిపోదు.

శత్రువు అంటే యుద్ధం చేసేవారు కరవాలం తీసుకొని ముందుకు వచ్చేవారు. లేదా ముహమ్మద్ (స) ను చంపటానికి రహస్యగా పన్నాగాలు పన్నేవారు ఎందుకంటే వారి వల్లే భయం ఉండేది. అందువల్ల వారి నుండే రక్షణ కావల్సి ఉండేది. ఇటువంటి శత్రువులు సంఖ్య సరిగ్గా అరవైవేల తొంభై ఉండేది. ఖురైష్ మరియు వారి మిత్రులు బనూ గత్ఫాన్ పదివేలు ఉండేవారు. ఖందఖ్ యుద్ధంలో మరియు ఇతర చిన్న చిన్న సమూహాల్లో, యూదుల్లో వివిధ జాతుల్లో యుద్ధం చేసేవారు పదివేలు, ఖైబర్, ఇతర యుద్ధాలలో, మదీనా పై దండెత్తి మదీనాలో భీభత్సం సృష్టించగోరిన వారి సంఖ్య నలభై వేలు ఉండేది. వారికి ఎదురుగా ప్రవక్త (స) తబూక్ వెళ్ళారు కాని యుద్ధం జరుగలేదు. తబూక్ కి వెళ్ళనిరాకరించి కపటాకారుల సంఖ్య ఎనభై మరియు వెళ్ళిన వారి సంఖ్య పన్నెండు లేదా పదమూడు ఉండేది. ప్రవక్త తిరుగు ప్రయాణంలో హత్యాయత్నం కూడా చేసారు. కాని సఫలం కాలేకపోయారు వీరిలో ఇద్దరో ముగ్గురో తికమకలో పడ్డారు. ఆ తరువాత తౌబా చేసుకున్నారు. 10 మంది కపటాకారులుగా మిగిలారు. వీరందరి మొత్తం సంఖ్య తొంభై అయ్యింది. ఈ విధం మొత్తం శత్రువుల సంఖ్య అరవైవేల తొంభై అయ్యింది. వారి మధ్య అల్లాహ్ ప్రవక్త (స) కి రక్షణ కల్పించాడు.

<u>నోట్ :</u> మంత్రంలో ఈ వాక్యంలో రోషమ్ అనే పదం ఉపయోగించబడింది. దీనికి అర్థం శత్రుత్వం అని మరొక అర్థం అరబ్బు అని కూడా ఉపయోగించబడుతుంది. ఇక్కడ రెండవ అర్థం తీసుకుంటే.

నరాషన్స్ ప్రవక్త అరబ్బు దేశానికి చెందిన వాడై ఉంటాడని ఇంకా అరబ్బు దేశంలో ముహమ్మద్ (స) ప్రవక్త మాత్రమే ప్రభవించబడ్డారు. అని తేలిపోతుంది.

## రెండవ మంత్రం :

''ఒంటె అతని వాహనంగా ఉంటుంది. మరియు అతనికి 12 మంది భార్యలుంటారు. మహోన్నత స్థానం గల వారై ఉంటారు. అతని వాహనం యొక్క వేగం ఎలా ఉంటుందంటే అది ఆకాశాన్ని ముట్టి తిరిగి దిగి వస్తుంది.''

ఈ మంత్రంలో ముహమ్మద్ (స) గురించి వివరంగా ఉంది. ఇందులో ఉన్న ప్రతి విషయం అతనికే వర్తిస్తుందని స్పష్టమవుతుంది క్రింద సూచనలు ఇవ్వబడ్డాయి.

★ ఒంటె అతని వాహనంగా ఉండేది. ప్రయాణంలో, యుద్ధాల్లో మరియు ఇతర సమయాల్లో ఒంటె పైనే ప్రయాణం చేసేవారు.

★ నరాషన్స్ యొక్క వాహనం ఒంటె అవుతుంది. అంటే అతనికి దైవ దౌత్యం మోటార్లు, కార్లు విమానాల కాలానికి ముందే లభిస్తుందని వివరించబడింది. అంటే ప్రవక్త కాలం గడిచిపోయింది. భవిష్యత్తులో వచ్చే అవకాశం ఉందని ముస్లిమేతరులు ఎదురు చూడటం సరికాదు.

అతను ఒక ఎడారి దేశంలో ఉద్భవిస్తాడని ఎందుకంటే ఒంటే మాత్రమే ఎడారి ప్రాంతంలో వాహనంగా ఉపయోగపడుతుంది. సౌదీ అరబ్ దేశం కూడా ఒక ఎడారి ప్రాంతమే.

ఆ ప్రవక్త భారతదేశంలో ప్రభవించడు అనేది కూడా స్పష్టమవుతుంది. అతని బ్రాహ్మణుల లేదా ఆర్యుల వంశానికి చెందని వాడై మరియు హిందూ ధర్మాన్ని ఆచరించనివాడై ఉంటాడు. ఎందుకంటే హిందూ ధర్మంలో ప్రవక్తలకు ఒంటె మాంసం మరియు పాలు నిషిద్ధం. అందువల్ల ఒక వేళ బ్రాహ్మణుడు కోరి ఒంటె లేదా గాడిద పై స్వారీ చేస్తే అతడు అపవిత్రుడైపోతాడు.



ఒకవేళ ప్రవక్త బ్రాహ్మణుడు కాకపోతే ఆర్యవంశం నుండి కూడా కాలేడు. ఎందుకంటే ఆర్యవంశంలో దైవదౌత్యం బ్రాహ్మణులకే చెందుతుంది. అయితే వేదంలో నరాషన్స్ ఎడారి ప్రాంతానికి చెందిన వాడై ఉంటాడని ఆర్యుడు గాని బ్రాహ్మణుడు గాని అయి ఉండడని పేర్కోనడం వల్ల అతను అరబ్బు దేశానికి చెందిన వాడై ఉంటాడని తేట తెల్లమయిపోయింది.

★ సన్యాసిగా జీవితం గడుపడు వివాహం చేసుకుంటాడు వివాహం కూడా ఒక్కటి కాదు 12 మంది స్త్రీలతో వివాహం చేస్తాడు. ఈ విషయం కేవలం ముహమ్మద్ (స) కే వర్తిస్తుంది. అతనికి 12 మంది భార్యలు ఉండేవారు. అతను తప్ప ఇతర ప్రవక్తలెవ్వరికి ఇంతమంది భార్యలు లేరు. అతని 12 మంది భార్యల పేర్లు క్రింద ఇవ్వబడ్డాయి. (1) ఖదీజా బిన్‌తెఖువైలిద్ (2) సౌదా బిన్ తెజుముఅ (ర) (3) ఆయిషహ్ బిన్ తె అబూబకర్ (6) ఉమ్మె సల్మా బిన్‌తె అబీ ఉమయ్యహ్ (7) జైనబ్ బిన్ తె జహష్ (6) రైహానా బిన్‌తె జైద్ 6 (7) జువైరియా బిన్ తె హారిస్ (6) (10) ఉమ్మెహబీబా అబీ సుఫియాన్ 6 (11) సఫియ్య హుయ్యి (6) (12) మైమూనా బిన్‌తె హారిస్ (6)

**నోట్ :** ఈ మంత్రం లోని మొదటి భాగం అనువాదం లో కొంత భేధముంది. భారతీయ సంస్కృత పండితులు ''వేద్ ప్రకాష్ ఉపాధ్యాయ్'' గారు తన పుస్తకం నరాషన్స్ మరియు అంతిమ రుషి /14 లో పై విధంగానే అనువాదం చేసారు. కాని కొందరు వేదాల్లో బేధం ఉందని అంటున్నారు. సామాన్య ప్రతుల్లో ''దూర్‌దష్'' అని మరికొందరు అని అంటే అతని వద్ద 20 ఒంటెలు ఉంటాయని అతను వాటిపై సవారీ చేస్తాడని మరియు తన భార్యలను కూడా స్వారీ చేయిస్తాడని'' అని అనువాదం చేసారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ముహమ్మద్ (స) వద్ద 20 ఒంటేలు ఉండేవి. రెండిటిని స్వారీ చేయడానికి ప్రత్యేకించారు. మిగతావాటిని పాల కొరకు వినియోగించేవారు. కొన్ని సమయాల్లో వాటిని కూడా స్వారీ కొరకు ఉపయోగించే వారు ప్రయాణ సమయంలో వాటి పై భార్యలను ఎక్కించేవారు (తబఖాత్ ఇబ్నెసఅద్ 1/494,495 – మఆరిఫ్‌లిఇబ్ నిఖుతైబహ్ 149– తల్‌ఖీహుల్ ఫుహుమ్ లిఇబ్ నిల్ జౌజీ 14)

ఇక్కడ గమనించదగ్గ విషయం ఏమిటంటే ముహమ్మద్ (స) భార్యలు తప్ప ఏ ఇతర ప్రవక్తల భార్యలు ఒంటె పై స్వారీ చేయలేదు.

★ ఈ మంత్రలోని రెండవ వాక్యంలో ఇస్రా మరియు మేరాజ్ సంఘటనల గురించి సూచనలు ఉన్నాయి. ఈ సంఘటనలో ముహమ్మద్ (స) బుర్రాఖ్ పై స్వారీ చేసారు. అది శరవేగంగా దూసుకుపోయేది. అది ఒక్క రాత్రిలోనే అతన్ని ఆకాశమంతా త్రిప్పి మక్కాకు తిరిగి తెచ్చింది. ఈ విషయం కూడా ఒక్క ముహమ్మద్ (స) తప్ప ఇతరులెవ్వరికీ వర్తించదు.

## మూడవ మంత్రం

''అతను మామిహ్ రుషికి వంద అష్రఫీలు, పదిహారాలు, మూడు వందల గుర్రాలు మరియు పదివేల ఆవులు బహుకరించాడు.

★ నరాషన్స్ ని గుర్తించటానికి ఇదొక ముఖ్యమైన మరియు తీర్పు చేయగల మంత్రం. ఇందులో అతన్ని మామిహ్ రుషిగా పేర్కొనబడింది. ఈ పేరు ఋగ్వేదంలో మండలం 527 వ సూక్తి మంత్రంలో కూడా వచ్చింది. దీన్ని గురించి రెండు విధాలుగా ఉంది. ఇది అరబీ పదం ముహమ్మద్‌కి సమానంగా సంస్కృత పదం కావచ్చు. అంటే అరబీ పదం ''ముహమ్మద్'' సంస్కృ పదం ''మామిహ్‌రుషి'' గా మారింది. ఎందుకంటే ఒకే పదం రెండు భాషల్లో వేర్వేరుగా ఉండటం గురించి ఆశ్చర్యపడనక్కర్లేదు. ఇదే విధంగా అరబీపదం ''యహ్‌యా'' ఇబ్‌రానీ పదం యుహన్నా మరియు యూహూస్ అనబడుతుంది. ఇ ల్యాస్‌కి ఈలా మరియు యూనుస్ కి యూనాహ్ మరియు యునాన్ అనబడుతుంది. ఇల్యాస్‌కి ఈలా మరియు యునూస్ కి యునాహ్ మరియు యునాన్ అనబడుతుంది.

ఇది కేవలం సంస్కృతపదం అన్నా సబ చే ''మా'' మరియు ''మిహ్'' రెండు పదాలౌతాయి. ''మా'' తన తరువాత వచ్చే రబ్బీ మా పదం యొక్క ప్రాముఖ్యత పవిత్రత తెలియ చేస్తుంది. మరియు ''మామిహ '' అంటే మన్ననలు పొగడ్తలు



పొందేవాడు మిహ్ అంటే ప్రజల మెప్పు పొందినవాడు. సరిగ్గా ఇదే అర్థం మహమ్మద్ పదానికి కూడా వర్తిస్తుంది. ఇది అరబీలో ఉంది. అది సంస్కృతంలో ఉంది. తప్ప రెంటిలో ఎలాంటి బేధం లేదు.

★ ఆ తరువాత ఈ మంత్రంలో అల్లాహ్ ఆ రుషి (ప్రవక్త) కి వంద నుషుక్‌లు అష్రఫీలు బహుకరిస్తాడు. మషుక్ అంటే బంగారు నాణెములు.

షత్ పత్ బ్రాహ్మణ్ కాండము 12 ప్రపాటం 9. బంగారం మానవునిలోని మానసిక శక్తికి బదులుగా ప్రయోగించటం అని బ్రాహ్మణ్ ఒకటిలో ఉంది అంటే ఆ ప్రవక్త యొక్క వంద మంది స్నేహితులు దైవ పరీక్ష లో కష్టాల ద్వారా నష్టాల ద్వారా బాధల ద్వారా పరీక్షించబడి మేలిమి బంగారంలా పరిశుద్ధులయ్యారు. ఇది హబ్‌షా వలసపోయిన వారి వైపుకి వర్తిస్తుంది. వీళ్ళను మక్కా ముష్రికులు నష్టాలకు బాధలకు వ్యథలకు గురి చేస్తారు. ఈ సంఘటలను వింటే ఒళ్ళు జలదరిస్తుంది. కాని ఎన్ని బాధలు వచ్చినా ఎంత నష్టం జరిగినా వాళ్ళు తమ ధర్మం, విశ్వాసం పై స్థిరత్వాన్ని కోల్పోలేదు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే వారి సంఖ్య కూడా 101 ఉండేది. వీరిలో ఒక వ్యక్తి ఉబేదుల్లాహ్ బిన్ జహాఉ హబ్‌షా చేరిన తరువాత మార్గభ్రష్టుడై పోయి క్రైస్తవునిగా మారి మరణించాడు. మిగతా వందమంది ఇస్లాం పై స్థిరంగా ఉన్నారు.

★ అల్లాహ్ అతనికి 10హారాలు బహుకరించాడు అని పేర్కొనబడింది. హారమంటే చాలా సున్నితంగా ఉంటుంది. మెడలో ధరిస్తారు. గుండెకు దగ్గరగా ఉంటుంది. చూసేవాళ్ళకు, ధరించిన వారికి చాలా అందంగా కనబడుతుంది. ఇది ప్రవక్త యొక్క సద్గుణ సంపన్నులైన ఉన్నతస్థానం గల ఆ పది మంది స్నేహితులను సూచిస్తుంది. గమనించదగ్గ విషయం ఏమిటంటే ప్రవక్త (స) వారి ఒక్కొక్కరి పేర్లను వివరంగా శుభవార్త ప్రకటించారు.

(1)అబుబకర్ స్వర్గంలో (2) ఉమర్ స్వర్గంలో (3) ఉస్మాన్ స్వర్గంలో (4) అలీ స్వర్గంలో (5) తల్‌హా స్వర్గంలో (6) జుబైర్ స్వర్గంలో (7) అబ్దుర్రహాన్

బిన్ ఔఫ్ స్వర్గంలో (8) సఅద్‌బిన్ మాలిక్ స్వర్గంలో (9) సయీద్ బిన్ జైద్ స్వర్గంలో (10) అబూఉబైదహ్ బిన్ జర్రాహ్ స్వర్గంలో

(ముస్నద్ అహ్మద్ 1/188 జామె తిర్‌మిజి, మనాఖిబు అబ్దుర్రహ్మాన్ హదీసు నెం.3747 (648,6475) మరియు హదీస్ నెంబర్ (357) (65/5) సునన్ ఇబ్నెదావూద్ బాబు ఫిల్ ఖులఫా 563/2

ఏది ఏమైనా ఈ పదిమంది నైతికంగా ఎంత ఉన్నత మైన వారంటే ఈనాటి వరకు ముస్లిం ప్రపంచమంతా వీరిని గౌరవిస్తుంది. మరియు వారిని జ్ఞాపకం చేస్తూ ఉంటుంది.

★ ఆ తరువాత ఈ మంత్రం లో అల్లాహ్ ఆ ప్రవక్తకు మూడు వందల వేగం గల గుర్రాలు ప్రసాదించాడు. గుర్రాల గురించి ''అరుణ్'' అనే పదం వాడబడింది. అరుణ్ అంటే వేగంగా దూసుకుపోయే గుర్రాలు. వీటిని ఆర్యులు తప్ప ఇదరులు ముఖ్యంగా అరబ్బులు ఉపయోగిస్తారు. దీని ద్వారా తెలిసిందేమిటంటే ఇక్కడ ఏ ప్రవక్త గురించి భాష్యం చెప్పబడుతుందో అతడు భారతదేశంలో కాక ఇతర ప్రాంతాలలో ప్రత్యేకంగా అరబ్బుడయి ఉంటాడు.

అయితే గుర్రం'' పదం వారసత్వాన్ని మగతనాన్ని సూచిస్తుంది అంటే ఆ ప్రవక్తకు మూడు వందల వీరాధివీరులు ప్రసాదించబడును.వారు యుద్ధంలో పాల్గోన్నవారిని సూచిస్తుంది.వీరి సంఖ్య 3/3 లేదా 3/4, 3/5ఉండేది.

వారి వద్ద ఎలాంటి ఆయుధాలు లేనప్పటికీ అనేక రకాల ఆయుధాలతో సర్వసన్నద్ధులై ఉన్న శత్రువులను ఎదుర్కొన్నారు. మరియు వారిని ఓడించారు. డబ్బైమందిని చంపారు. డబ్బైమందిని బందీలుగా చేసారు. అయితే వీరిలోని 14 మంది అమరగతులయ్యారు. వీరు అనేక యుద్ధాల్లో ముహమ్మద్ (స) వెంట పాల్గొన్నారు. ఈ మూడు వందల సంఖ్య గురించే ఈ మంత్రంలో పేర్కొనబడింది.



బద్ర్ యుద్ధంలో పాల్గొన్న వారిది ఎంత ఉన్నత స్థానం ఉండేదంటే దీన్ని గురించి సహీ బుఖారీ మరియు బైహాఖీల ఉల్లేఖనాల ద్వారా విదితమవుతుంది. ఒక సారి జిబ్రీల్ దూత ముహమ్మద్ (స) తో బద్ర్ యుద్ధంలో పాల్గొన్న వారని మీరు ఎలా భావిస్తున్నారు అని ప్రశ్నించారు. దానికి ప్రవక్త (స) ఉన్నతమైన వారిని మరియు చాలా మంచి ముస్లిములని సమాధానమిచ్చారు అప్పుడు జిబ్రీలు ఇలాగే బద్ర్ లో పాల్గొన్న దైవదూతలు కూడా అని సమాధాన మిచ్చారు.
(బుఖారీ హదీసు 3992) ఫత్‌హోల్ బారీ 362/7)

ఈ మంత్రంలో వివరించబడిన చివరి మాట ఎమిటంటే ఆ ప్రవక్తకు పదివేల ఆవులు ఇవ్వబడ్డాయి. ఇక్కడ ఆలోచించవలసిన విషయం ఏమిటంటే సామాన్యంగా ఎటువంటి చెడుగు లేని అమాయకులను మనం ఆవుగా గుర్తిస్తాము. ఇటువంటి సత్యవంతులైన సహోచరులు పధివేల సంఖ్యలో ప్రవక్త (స) వ వద్ద ఉండేవారు. నిజం చెప్పాలంటే ఇలాంటి పరిశుద్ధులు సత్యవంతులు వారికంటే ముందుకాని వారి తరువాత కాని కానరారు అందువల్ల ఈ మంత్రలోని ఈ వాక్యం కూడా సత్యమేనని తేలిపోయింది.

## నాల్గవ మంత్రము

ప్రచారం చేయి ఓ అహ్మద్ ! ప్రచారం చేయి పిచ్చుకలు పండ్లున్న కొమ్మపై శబ్దం చేస్తాయి. నీ నోరు పెదాలు కత్తెర పళ్ళ వలే పని చేస్తాయి.

★ఈ మంత్రంలో రైబ్ పదం ద్వారా ఆదేశించడం జరిగింది. సంస్కృతంలో రైబ్ అన్నా అరబీలో అహమద్ అన్నా అర్థం ఒకటే అంటే ఎల్లప్పుడు అధికంగా అల్లాహ్ ని ప్రార్థించేవాడు.

★ మరల ఆ రబీహ్ అంటే అహ్మద్ ని ప్రచారం చేయమని ఆదేశిస్తూ ఆ కార్యాన్ని పండ్ల గల చెట్టు పై పిచ్చుకల కిచ కిచలతో పోల్చడం జరిగింది. పిచ్చుకల కిచ కిచలు మధుర సం.గీతంగా ఉంటుంది. ఇటు ఇస్లాం ధర్మం ప్రచారానికి మూలం

ఖుర్ఆన్ పఠనం (దీన్ని గురించి చూడండి) సూరా జుమా 2, తలాఖ్ 11, అల్అన్ఫాల్ 2, అల్జాసియ 31 మొదలైనవి) ఖుర్ఆన్ పఠనం మధురంగా ఆకర్షణీయంగా ఉంటుంది. ఎవరైనా ఖారీ మధురమైన ఆకర్షణీయమైన పఠనం ప్రారంభిస్తే ప్రపంచమంతా చెవులప్పగించి వింటుంది. ఏ జాతికి చెందిన ప్రపంచ మహాసభలలోనైనా ఖుర్ఆన్ పఠనం ప్రారంభమైతే దాన్ని వినకుండా ప్రశంసించకుండా ఉండలేకపోయారు. ఎలాంటి పక్షపాతం లేకుండా ప్రతి ఒక్కరి ముఖాల నుంచి కన్నీటి చుక్కలు రాలకుండా ఉండలేదు. అందువల్లనే ఇస్లాం ప్రచార క్రియను పిచ్చుకల కిచకిచలతో పోల్చబడింది. ఇది ఎంతో గొప్ప ఉదాహరణ, పిచ్చుక తన కిచ కిచలతో ఎంతో ఆనందాన్ని సంతోషాన్ని పొందుతుంది. ప్రవక్త (స) కూడా తన సందేశ ప్రచారం సమయంలో ఎంతో ఆనందం సంతోషం పొందేవారు అతని వద్ద అంతకంటే గొప్ప సంతోషకరమైన కార్యం ఏదీ ఉండేది కాదు అందువల్ల ఈ మార్గంలో అతను తన ప్రాణాన్ని గురించి కూడా లక్ష్యపెట్టేవారు కాదు. (సూరేకహాఫ్ - 6)

పండ్లున్న చెట్టు పై పిచ్చుకలు ఉండుట అంటే ఈ సందేశ ప్రచారం ప్రారంభమైన తరువాత ప్రపంచప్రజలు విసిగిపోయి పండిన పండ్లలా సందేశ ప్రచారాన్ని స్వీకరించడానికి సిద్ధంగా ఉంటారు. ఇస్లాం ఉద్భవించిన సమయంలో ప్రపంచం యూదు, క్రైస్తవ, హిందూ మరియు బుద్ధ మరియు ఇతర ధర్మాల నుండి విసిగిపోయి ఉన్నారు. ఇస్లాం ఉద్భవించగానే ఒడిలో పడే పండ్లలా ప్రపంచమంతా ఇస్లాం పరిధిలోనికి రాసాగింది.

ఖుర్ఆన్ లో కూడా ఇస్లాం ఒక ఫలవృక్షంతో పోల్చబడింది. అల్లాహ్ తఆలా ఇలా భోదిస్తున్నాడు.



اَلَمْ تَرَكَيْفَ ضَرَبَ اللّٰهُ مَثَلاً كَلِمَةً طَيِّبَةً كَشَجَرَةٍ طَيِّبَةٍ اَصْلُهَا ثَابِت
وَفَرْعُهَا فِىْ السَّمَاءِ تُؤْتِى اُكُلَهَا كُلَّ حِيْنٍ بِاِذْنِ رَبِّهَا وَيَضْرِبُ اللّٰهُ الاَمْثَال
لِلنَّاسِ لَعَلَّهُمْ يَتَذَكَّرُوْنَ ۞ (ابراهيم 24-25)

పరిశుద్ధ వాక్కును అల్లాహ్ ఎ వస్తువుతో పోల్చాడో మీరు గమనించటం లేదా ? దాని పోలిక ఇలా ఉంది. ఒక మేలు జాతి చెట్టు ఉంది. దాని వేరు భూమి లోతుగా నాటుకుపోయింది. కొమ్మలు ఆకాశాన్ని అంటాయి.

ప్రతి క్షణం అది తన ప్రభువు ఆజ్ఞనుసారం తన పండ్లను ఇస్తోంది ప్రజలు గుణపాఠం నేర్చుకోవాలని అల్లాహ్ ఇటువంటి ఉపమానాలను ఇస్తున్నాడు.

★ ఈ మంత్రం యొక్క రెండవ భాగంలో ''నీ నాలుక మరియు నా రెండు పెదాలు కత్తెర పళ్ళలా పని చేస్తాయి. ఇందులో అతని నోటి నుండి వెలువడే పదాల స్థితిని తెలుపబడింది. కత్తెర పనిచేస్తుంది. అంటే బట్టను కోసివేస్తుంది. వేర్వేరుగా చేసివేస్తుంది. అంటే అతని మాట వేర్వేరుగా చేసి వేస్తుంది. ఇందులో ఎలాంటి అనుమానం కూడా ఉండదు. ప్రవక్త (స) ఇలాగే మాట్లాడేవారు ఖుర్ఆన్ న్యాయం, అన్యాయం, ధర్మం అధర్మం గురించి సూటిగా వివరంగా తీర్పు చెపుతుంది.

ప్రవక్త (స) ఏది మాట్లాడినా సూటిగా మాట్లాడేవారు అతను చెప్పిన సంఘటనలన్నీ జరిగాయి.

## అయిదవ మంత్రము

స్తోత్రం చేసేవారు ప్రార్థన చేసేవారు తమ ప్రార్థనల ద్వారా బలిష్టమైన పోతువలె యుద్ధంలో వెళ్తారు. వారి సంతానం ఇళ్ళల్లో పశువులు తమ స్థానాల్లో ఉన్నట్లు సురక్షితంగా ఉంటారు.

ఈ మంత్రం లోని ప్రాముఖ్యత గల సూత్రాలు

★ ఈ ప్రవక్తను అనుసరించే వారు మరియు ఈ సంఘానికి చెందినవారు ''హమ్మాదీన్'' అంటే స్తోత్రం చేసేవారు మరియు నమాజీలు అని పిలువబడతారు. ఎందుకంటే వాళ్ళు స్తోత్రానికి నమాజ్‌కి కట్టుబడి ఉంటారు. ముహమ్మద్ ప్రవక్త (స) ని అనుసరించే వాళ్ళు ''హమ్మాదీన్'' అని పిలువబడుట అనేది అందరికీ తెలిసిన విషయమే. ఈ విషయాన్ని కలబ్ అహ్బార్ ఉల్లేఖనం'' అన్ని పరిస్థితుల్లోనూ అన్ని చోట్ల అల్లాహ్ స్తోత్రాన్ని కొనియాడుతుంటారు. (సునన్‌దార్‌మీ, ముందుమాట 9/5,6 ఈ ఒక్క సంఘమే నమాజ్‌ని ఆచరిస్తుంది. మరియు నగరాల్లోనైనా పల్లెల్లోనైనా భూమిపైనను సముద్రంలోనైనా ప్రతిచోట నమాజ్‌ని స్థాపిస్తుంది.

★ ఈ మంత్రం లోని రెండవ సూత్రంలో ఇలా పేర్కోనబడింది. ''వీరు యుద్ధాల్లో సయితం స్తోత్రం మరియు నమాజ్ స్థాపిస్తారు. ఈ ప్రత్యేకత కేవలం ఒక్క ముహమ్మద్ (స) యొక్క సంఘంలోదే తప్ప ఇతర ఏ సంఘంలోను కానరాదు. కేవలం ఈ ఒక్క సంఘమే అల్లాహ్ స్తోత్రాన్ని కొనియాడుతుంది. అతన్ని ప్రార్థిస్తుంది. విధేయతను పాటిస్తుంది. అంతేకాక యుద్ధ సమయాల్లో కూడా నమాజ్ ని ఆచరిస్తుంది. దీన్నే అరబీలో ''సలాతుల్ ఖౌఫ్'' అంటారు. ఈ ఒక్క సంఘం వారే యుద్ధంలో ఎంత అలసట ఉన్నా బాధ ఉన్నా అల్లాహ్ ప్రార్థన కొరకు తమను పడకల నుండి దూరంగా ఉంచుతారు. ప్రార్థనలో లీనమై ఉంటారు. దీన్ని ఒక రూమ్ సైనికుడు ఇలా వివరిస్తున్నాడు. ''వీళ్ళు పగటిపూట స్వారీ చేస్తారు. రాత్రి సమయంలో దైవభక్తులు ప్రార్థన చేయుదురు)
(తారీఖు 3/602)

ఈ మంత్రంలోని మూడవ సూత్రంలో ఇలా ఉంది. ''ఈ ప్రవక్తను అనుసరించే వాళ్ళు పిరికివాళ్ళు కారు, వీరులు, యుద్ధనిపుణులు అయి ఉంటారు. ఎటు నుండి అపాయం వచ్చినా అటు వైపు దాడి చేస్తారు. బలమైన పోతులా వీరత్వం తో పొరాడుతారు. (పోతు హిందువుల వద్ద శక్తికి వీరత్వానికి చిహ్నం)



అయితే మానవ చరిత్రలో ముహమ్మద్ (స) అనుచరులు అందరికంటే వీరులుగా ఉండేవారు. ప్రపంచప్రఖ్యాత మహావీరులు వారి కంటే అధిక బలగాలతో వారిపై దాడి చేసేవారు. కాని విజయం, సాఫల్యం ముస్లింలను వరించేది.

నాల్గవ సూత్రం '' వీరు యుద్ధానికి బయలు దేరినపుడు వారి సంతానం తమ ఇళ్ళలో శాంతియుతంగా సురక్షితంగా అవు తన స్థానంలో ఉన్నట్లు ఉంటారు.

ఈ గుణం ముహమ్మద్ (స) అనుచరుల్లో ఖచ్చితంగా ఉండేది. ప్రవక్త (స) సుమారు 20 సార్లు శత్రువుతో యుద్ధం చేయటానికి మదీనా నుండి ఏ విధంగా వెళ్ళారంటే మదీనా లో ఉన్న వృద్ధులు, పిల్లలు స్త్రీలు మరియు వికలాంగుల రక్షణకు ఎవరూ ఉండేవారు కారు అంతేకాక మదీనాకు అన్నీ వైపుల నుండి శత్రువుల భయం ఉండేది. మదీనాలో కూడా కపటాకారుల వైపు నుండి నష్టం కలిగే భయం ఉండేది. ఈ పరిస్థితుల్లో దాడిచేయడం వారికి చాలా సువర్ణావకాశంగా ఉండేది. ఎలాంటి పరిస్థితుల్లోనూ ఒక్కసారి కూడా కన్నెత్తి చూసే ధైర్యం చేయలేదు. ముస్లిముల స్త్రీలు, పిల్లలు, వృద్ధులు నిర్భయంగా ఉండేవారు.

అబుసయద్‌ఖుద్రీ (ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు. ''మేము ప్రవక్త (స) వెంట ''గస్ఫాన్'' వరకు వెళ్ళాము. అక్కడ చాలా రోజుల వరకు గుడారంలో ఉన్నాం. మనము ఇక్కడ అనవసరంగా పడి ఉన్నాం మన భార్యాపిల్లలు ఒంటరిగా ఇంటి వద్ద ఉన్నారు. వాళ్ళ గురించి ఆందోళనగా ఉంది. అని కొందరన్నారు. ప్రవక్త (స) కు ఈ విషయం తెలిసి ఇలా అన్నారు. ''మీరు ఎలా మాట్లాడుతున్నారు ? ఆ తరువాత మదీనా నగరం గౌరవోన్నతులను గురించి, దాని నిషిద్ధతను గురించి దాని పవిత్రతను గురించి ప్రస్తావించి దాన్ని గురించి ప్రార్థించారు. మరల ''మదీనాకు వెళ్ళే ప్రతీ దారిలో ఇద్దరు దైవదూతలు మీరు మీఇళ్ళకు / వెళ్ళేవరకు కాపలా కాస్తున్నారు.'' అని అన్నారు. ఆ వెంటనే తిరుగు ప్రయాణానికి ఆదేశించారు. అక్కడి నుండి బయలు దేరి మదీనా చేరుకున్నాము.

అల్లాహ్ పై ప్రమాణం చేసి చెప్తున్నాను. మేము మదీనా చేరి కళ్ళాలను ఇంకా దించనే లేదు మా పై బనూ అబ్దుల్లాహ్ వాళ్ళు దాడి చేసారు. అంతకుముందు వాళ్ళకు ఎలాంటి ఆపద రాలేదు. (సహీముస్లిం 475(2/1001,1002) దీని ద్వారా మనకు తెలిసేదేమిటంటే యుద్ధ సమయంలో దైవదూతల ద్వారా రక్షణ కల్పించబడింది. పిల్లలు, స్త్రీలు, వృద్ధులు ఎలాంటి భయం ఆపద లేకుండా ఉండేవారు.

## ఆరవ మంత్రము

ఓ ముహమ్మద్! ఈ గ్రంధాన్ని ధృడంగా పట్టుకోవడం అంటే అది ఖుర్ఆన్ మజీద్. దీని పఠనం పిచ్చుకల కిచకిచలకు పోలి ఉంటుంది. సూటిగా చెప్పే గ్రంధం. దీని ద్వారా నాలుక పెదాలు కత్తెరలా పనిచేస్తాయి. దీన్ని వివేకవర్ధిని అని ఎందుకంటారంటే ఇది వివేకంతో నిండి ఉంటుంది. మరియు దీన్ని ధృడంగా పట్టుకోమని ఆదేశించడం అంటే ప్రవక్తలను సందేశ హరులకు ఇలాగే ఆదేశించబడుతుంది అల్లాహ్ ఇలా ఆదేశించాడు.

يَا يَحْيَىٰ خُذِ الْكِتَابَ بِقُوَّةٍ -

ఓ యహ్యా గ్రంధాన్ని ధృడంగా పట్టుకో

★ ఇది ధన సంపదల కు మూలం ''అని తెలుపబడింది. అంటే దీనికి రెండు అర్థాలు ఉన్నాయి. ఒకటి ఈ గ్రంధం పై అమలు చేయుట ధన సంపదల పెరుగుదలకు మూల కారణం ''

لَئِن شَكَرْتُمْ لَأَزِيدَنَّكُمْ وَلَئِن كَفَرْتُمْ إِنَّ عَذَابِي
لَشَدِيدٌ (ابراهيم 7)



మీరు గనక కృతజ్ఞులైతే నేను మిమ్మల్ని ఇంకా ఎక్కువగా అనుగ్రహిస్తాను. ఒక వేళ కృతఘ్నుతకు పాల్పడితే నా శిక్ష చాలా కఠినంగా ఉంటుంది.
**(ఇబ్రాహీమ్ – 7)**

రెండవ అర్థం ఏమిటంటే పరలోకంలో సాఫల్యంతో పాటు ఇహలోకంలో కూడా ఆధిక్యతను అధికారాన్ని లభింపజేస్తుంది. ఖుర్ఆన్ కూడ దీని గురించే పేర్కొంది. ఇంకా చరిత్ర కూడా దీనికి సాక్ష్యం పలుకుతుంది. ఖుర్ఆన్ పై అమలు చేసినంతకాలం గౌరవం, ఉన్నతస్థానం లభించాయి. మరియు అధికారం ధన సంపదకు మూలం లాంటిది.

★ ఈ మంత్రం యొక్క రెండవ వాక్యంలో వివేకవంతమైన గ్రంధం యొక్క గురి కేవలం విశ్వాసులే. ఈ గ్రంధం వారి మనస్సుల్లో బాణం గుండెల్లో గుచ్చినట్లు దూసుకుపోతుంది. ఈ గ్రంధం గొప్ప ప్రభావం కలది. దీన్ని ఆచరించేవారిని అది ఒక సంఘంగా తయారు చేస్తుంది.

## ఏడవ మంత్రము

''ఆ విశ్వ నాయకుడు అయిన దైవదూత అన్నిటి కంటే ఉన్నతమైనవాడు అందరికీ మార్గదర్శి అన్ని జాతుల్లో సుపరిచితుడు. అతని సద్గుణాల స్తోత్రం చేయండి. ఈ మంత్రం ప్రవక్త (స) యొక్క సద్గుణాలపై ఆధారపడి ఉంది.

★ ప్రవక్త (స) ని ప్రపంచనాయకునిగా పేర్కొనబడింది. హదీసులోకూడా ప్రవక్త (స) ని సయ్యదు వలది ఆ దమ ఉంటే ఆదమ్ సంతానం నాయకుడు అని సూచించబడింది. ఇహలోకంలో ప్రవక్త (స) యొక్క నాయకత్వపు ఈ స్థానం ఇతరులెవ్వరికీ లభించలేదు. పరలోకంలో కూడా ఆదమ్ మరియు ఇతర ప్రవక్తలందరూ ప్రవక్త (స) పతాకం నీడలో ఉంటారు.

★ ప్రవక్త (స) ని దైవదూత మరియు మహాపురుషుడని పేర్కోనబడింది. నిజం చెప్పాలంటే ప్రవక్త (స) సద్గుణ సంపన్నులు మరియు మానవుడయి కూడా దైవదూతగా వ్యవహరించేవారు. ఇతన్ని గురించి తెలుసుకోవాలనుకున్న వారు అతని జీవిత చరిత్ర చదవాలి.

★ ప్రవక్త (స) ని మానవులందరి మార్గదర్శిగా పేర్కొనబడింది. ఈ విషయం కూడా అతనికే ప్రత్యేకం ప్రవక్త (స) ని ప్రపంచానికంతటికీ ప్రవక్త (స) గా పంపించడం జరిగింది. కాని ఇతర ప్రవక్తలు, సందేశహరులు తమ తమ జాతుల వైపు మాత్రమే పంపబడ్డారు.

★ ప్రవక్త (స) ని అన్ని జాతుల్లోనూ సుపరిచితులు అని పేర్కోనబడింది. దీని ఒక అర్థం ఏమిటంటే ప్రవక్త (స) గురించి శుభవార్తలు, జోస్యాలు ప్రతి జాతిలో ఉండి ఉంటాయి. ఇలా ప్రతి జాతికి అతని గురించి తెలిసి ఉంటుంది మరి ముహమ్మద్ (స) విషయం కూడా సరిగ్గా ఇలాగే ఉండేది. ప్రతి జాతిలో ప్రవక్త (స) గురించి జోస్యం ఉంది. అతను ప్రభవించగానే వారి మత గురువులు పోల్చుకున్నారు కూడా, అయితే కొందరు ఇస్లాంని స్వీకరించారు. తమ జాతిని కూడా వ్యతిరేకత పై ప్రోత్సహించారు.

★ ఇందులో చివరి వాక్యం ''అతని గొప్పతనాన్ని కొనియాడండి. ఈ పదం ఆజ్ఞగా ఉంది. కాని ఇది ఒక వార్త. అంటే ప్రజలు అతని గురించి అతని గొప్పతనాన్ని కొనియాడుదురు. వాస్తవం ఏమిటంటే ప్రవక్త (స) తో ఇలాగే జరిగింది. వాళ్ళు తమ మత నాయకుల, మరియు మత గురువుల కన్నా అధికంగా అతని గురించి ప్రశంసించారు. ఇంతేకాక అతని గొప్పతనాన్ని ఎల్లప్పుడు కొనియాడుతూ ఉండమని ఆజ్ఞపించబడింది.

ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ప్రవక్త (స) కొరకు దరూద్ అందరికీ తెలిసిన విషయే. ఇది కవిత్వం రూపంలో ఉంది దీన్ని మనం గాన రూపంలో పఠించగలం.



## ఎనిమిదవ మంత్రము

ఈ ప్రఖ్యాత వ్యక్తికి ఇంటి నిర్మాణ సమయంలో అధికారం లేదా న్యాయస్థానం చేపట్టిన వెంటనే అన్ని వైపులా శాంతి బద్రతలను వ్యాపింపజేసాడు. ఈ విషయాన్ని ప్రతి భర్త తన భార్యతో ప్రస్తావించేవాడు. అయితే వారందరి వద్ద గౌరవం గల గృహం ఒక్క కాబతుల్లాహ్ మాత్రమే. దాని నిర్మాణవిషయంలో వివాదం తలఎత్తింది.

ఆ వివాద పరిష్కారం బాధ్యత అతనికి అప్పగించబడింది. అతని తీర్పు వల్ల అన్ని వైపులా శాంతి బద్రతలు వ్యాపించాయి. ప్రజలు సుఖశాంతులతో జీవించసాగారు. మరియు అతని తీర్పు గురించి ప్రతి ఇంట్లో చర్చించుకోసాగారు.

మీరు గమనిస్తే ప్రపంచచరిత్ర లో ఇలాంటి సంఘటన జరిగింది ఒక్కటే బైతుల్లాహ్ మక్కా మరియు మొత్తం అరబ్ దేశానికి గౌరవప్రదమైనదిగా పరిగణించబడేది. ముహమ్మద్ (స) 35వ ఏట మళ్ళీ నిర్మాణం తప్పనిసరి అయింది. ఈ నిర్మాణంలో మక్కా ప్రజలందరూ పాల్గోన్నారు. అందులో ఒక బండరాయి దాన్ని హజరె అస్వద్ అని అంటారు. గొప్ప చారిత్రక మరియు పూజ్యమైనదిగా భావించబడేది. దాన్ని దాని స్థానంలో అమర్చే విషయంలో వివాదం మొదలైంది. ప్రతి వంశం తనకు ఆ గౌరవం దక్కాలని కోరుకునేది. ఆ వివాదం చాలా వరకు పెరిగింది. చాలా రోజులు గడిచాయి. యుద్ధాలు జరిగే భయం కూడా వేసింది.

చివరికి మొదట ఎవరు మస్జిద్‌లో ప్రవేశిస్తారో వారే తీర్పుకు అర్హులు అనే ఆలోచనకు వచ్చారు. ఆ తరువాత అందికంటే ముందు ముహమ్మద్ (స) ప్రవేశించారు. ప్రజలు అతన్ని చూసి వెంటనే అమానతుదారు అని కేకలు వేయసాగారు. మేము అతన్ని గౌరవిస్తున్నాము. చివరికి అందరూ వచ్చారు. బాధ్యతను అతని ముందు పెట్టారు. అతను ఒక దుప్పటి తెప్పించారు. దాని మధ్య ఆ బండరాయిని పెట్టారు. ప్రతి తెగకు చెందిన నాయకుడు దుప్పటి చివరి భాగం పట్టుకొని ఎత్తారు. దాని స్థానం వరకు తీసుకువెళ్ళారు. ఆ తరువాత ముహమ్మద్ (స) దాని సరి చేసారు. ఈ తీర్పు ఎంత గొప్పగా అనిపించిందంటే ప్రతి ఒక్కరు దాన్ని గురించి గొప్పగా చెప్పసాగారు. ప్రతి ఇంట దాన్ని గురించి గొప్పగా చర్చించుకోసాగారు.

బైతుల్లాహ్ నుండి విగ్రహాలను, మూర్తులను తీసివేసి దాన్ని పరిశుభ్రం చేయటాన్ని కూడా నిర్మాణంగా భావించవచ్చు. మక్కా విజయం అనంతరం ముహమ్మద్ (స) చేసింది అందరికీ తెలిసిందే. ఆ సమయంలో శాంతి సామరస్యాలను వ్యాపింపజేసిన ఆ పని ఎంతో గొప్ప ఘన కార్యంగా వ్యాప్తి చెందింది. ఇలాంటి ఉదాహరణ ప్రపంచ చరిత్రలో ఎక్కడా కానరాదు. చాలా కాలం వరకు దాన్ని గురించి గొప్పగా చెప్పుకోవడం జరిగింది.

## తొమ్మిదవ మంత్రం.

''ఆ ప్రఖ్యాత వ్యక్తి పాలనలో ఒక భార్య తన భర్తతో మీకేం కావాలి ఆలస్యియా లేక వేరే ఏదైనా ?

అంటే అతని పాలనలో నిత్యావసర వస్తువులు విరివిగా లభిస్తాయి. నిజంగా ముహమ్మద్ (స) పాలనలో పరిస్థితులు ఇలాగే ఉండేవి. అంతకు పూర్వం అరబ్‌లో అనావృష్టి ఆకలిచావుల భయం వల్ల తమ పిల్లలను కూడా చంపేసేవారు. కొన్ని సంవత్సరాలలోనే ఒక వ్యక్తి దాన ధర్మాలు ఇవ్వదలిచితే దాన్ని తీసుకునేవారు ఎవరూ ఉండేవారు కాదు.

ముహమ్మద్ (స) తప్ప ఇతరులెవ్వరూ ప్రభుత్వాన్ని ఏర్పరచలేదు. ఒక వేళ ఉన్నా వారి ప్రభుత్వంలో సుఖశాంతులు, అభివృద్ధి కాన రాలేదు.

## పదవ మంత్రము

''ఒక సంపూర్ణ వ్యక్తి గోతి నుండి ఆకాశం వరకు చేరుకుంటాడు. ఈ ప్రఖ్యాత వ్యక్తి పాలనలో మానవుడు దైవభీతి, పుణ్యం ద్వారా అభివృద్ధి చెందుతాడు.

''ఈ ఉదాహరణ బైబిల్లో ఉన్నట్లుగా ఉంది. ఈసా (అ) ఇలా భోధిస్తున్నారు. ''పరలోక రాజ్యం ఎటువంటిదంటే ఒక వ్యక్తి భూమిలో బీజం వేసి నిద్రపోతాడు. రాత్రి పగలు పోషిస్తాడు. బీజం అభివృద్ధి చెంది పెరుగుతుంది. ఇదంతా అతనికి ఏ మాత్రం తెలీదు. ఎందుకంటే భూమి అభివృద్ధి పరుస్తుంది.



మొదట ఆకులు కొమ్మలు గుచ్ఛులు తరువాత గోధుమ గింజలు ప్రత్యక్షమవుతాయి. కాని పంట పండిన తరువాత కొడవలి అవసరం వస్తుంది. ఎందుకంటే పంటను కోసే సమయం వచ్చింది.'' ఇంకా ఇలా అన్నారు. పరలోక రాజ్యం ఉదాహరణ ఆవగింజలాంటిది. ఇది అన్నిటి కంటే చాలా చిన్నది. కాని పెరిగితే అది ఇతర మొక్కల కన్నా ఎంతో ఎత్తుగా పెరుగుతుంది. చివరికి అది వృక్షంలా మారిపోతుంది. దానిపై పక్షులు తమ గూళ్ళను నిర్మించుకుంటాయి. (బైబిలు మత్తా 13,31,32, లుకా 13,19). ఖుర్ఆన్‌లో కూడా ఇలాంటి ఉదాహరణే పేర్కొనబడింది.

وَمَثَلُهُمْ فِى الْاِنْجِيْلِ كَزَرْعٍ اَخْرَجَ شَطْأَهٗ فَاٰزَرَهٗ فَاسْتَغْلَظَ فَاسْتَوٰى عَلٰى
سُوْقِهٖ يُعْجِبُ الزُّرَّاعَ لِيَغِيْظَ بِهِمُ الْكُفَّارَ وَعَدَاللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا
الصّٰلِحٰتِ مِنْهُمْ مَّغْفِرَةً وَّاَجْرًا عَظِيْمًا ۞ (الحجرات 29)

అనువాదం : ఇన్‌జీల్‌లో వారు ఒక పంట పొలంతో పోల్చబడ్డారు. ఆ పొలం మొదట్లో మొలకను అంకురింపజేసింది తరువాత దానికి బలం చేకూర్చింది. ఆ తరువాత అది లావుగా ఏపుగా పెరిగింది. ఆ పైతన కాండం పై నిలబడింది. రైతులను అది ఆనంద పరుస్తుంది. అవిశ్వాసులు వారి వృద్ధివికాసాలను చూచి అసూయ పడాలని విశ్వసించి సత్కార్యాలు చేసే ఈ వర్గం వారికి క్షమాభిక్షనూ, గొప్ప ప్రతిఫలాన్ని ప్రసాదిస్తానని అల్లాహ్ వాగ్దానం చేసాడు. (అల్‌ఫత్‌హ 29)

ఇదే కాకుండా ఖుర్ఆన్ గ్రంథం ఇస్లాం గురించి ఇలా వివరించింది.

అనువాదం : పరిశుద్ధ వాక్కును అల్లాహ్ ఏ వస్తువుతో పోల్చాడో మీరు గమనించుట లేదా ? దాని పోలిక ఇలా ఉంది. ఒక మేలు జాతి చెట్టు వుంది. దాని వేరు భూమిలో లోతుగా నాటుకుపోయింది. కొమ్మలు ఆకాశాన్ని అంటాయి. ప్రతి క్షణం అది తన ప్రభువు ఆజ్ఞానుసారం తన పండ్లను ఇస్తోంది. ప్రజలు గుణపాఠం నేర్చుకోవాలని అల్లాహ్ ఇటువంటి ఉపమానాలను ఇస్తున్నాడు. (ఇబ్రాహీమ్ 24,25)

ప్రవక్త (స) దైవధౌత్యం గురించి సందేశ ప్రచారం గురించి బైబిలు మరియు ఖుర్ఆన్ లో ఉపమానాలు, ఉదాహరణలు వివరించబడ్డాయి, అలాంటి ఉదాహరణలు, ఉపమానాలు వేదాల్లో ఈ మత్రంలో కూడా పేర్కోనబడ్డాయి.

ఆలోచించదగ్గ విషయం ఏమిటంటే మొక్క గోతి నుండి బయటకు వచ్చింది అంటే ముహమ్మద్ (స) సందేశం మక్కా నుండి ప్రారంభమయింది. మక్కా భూమికి నడిబొడ్డులాంటిది.

పొట్ట ప్రదేశం లో బొడ్డు యొక్క స్థానం ఒక గొయ్యి లాంటిది. ఇందులో ఎలాంటి బేధము లేదు.

<u>నోట్</u>: ఇప్పటివరకు ప్రస్తావించిన చివరి 3 మంత్రాల్లో నరాషన్స్ గురించి శుభవార్తలు, జోస్యం పాలకుడు అవుతాడని పరిపాలిస్తాడని చెప్పబడింది. ఇది ఒక్క ముహమ్మద్ (స) ప్రత్యేకతే తప్ప ఇతరులది కాదు. బనీ ఇస్రాయిల్‌లో పరిపాలనా భాగ్యం కలిగినా ఈ శుభవార్తలు వర్తించవు.

## పదకొండవ మంత్రము

''అల్లాహ తఆలా అహ్మద్‌ని ఇలా మేల్కోలిపాడు'' లే ! ప్రతి చోట్ల ప్రజల వద్ద కు వెళ్ళు మరియు నా స్తోత్రం చేయి నిశ్చయంగా నేనే గొప్పవాడ్ని. నేను నీకు అమితంగా అనుగ్రహిస్తాను.
ఈ మంత్రంలోని కొన్ని విషయాలపై ఆలోచిద్దాం.

★ ఇందులో అల్లాహ ఆదేశించిన వాని పేరు ''కారూమ్'' అని పేర్కోనబడింది. దీని అర్థం ఏమిటో అహ్మద్ అన్నా అదే అర్థవస్తుంది. అంటే అధికంగా అల్లాహని ప్రార్థించేవాడు అని అర్థం. అందువల్ల కారూమ్ మరియు అహ్మద్ సమానార్థపదాలు, ఇందులో ఒకటి సంస్కృతంలో ఉంది. మరొకటి అరబిక్ లో ఉంది. ఈ మంత్రం లో ముహమ్మద్ (స) గురించి వివరించబడింది.



ముహమ్మద్ (స) కి దైవ దౌత్యం లభించినపుడు జరిగిన సంఘటనలాంటిదే ఈ మంత్రం చివర పేర్కొనబడింది. సహీబుఖారీ మొదలైన గ్రంథాలో ఈ విధంగా ఉంది. ''అతను తన ఏకాంత దినములు ముగించుకొని ఇంటికి తిరిగి వస్తున్నారు. మార్గమధ్యలో పిలుపు విన్నారు.

అతను అన్నీ వైపులా చూసారు. ఎవరూ కనబడలేదు. తన చూపును పైకి మరల్చారు. ఒక దైవదూత జిబ్రయీల్ ఆకాశం మరియు భూమికి మధ్య కుర్చీ పై కూర్చున్నాడు. అతన్ని చూసి చాలా భయపడ్డారు. ఇంటికి వచ్చారు. తన భార్యతో నీటి చుక్కలు చల్లమని, గొంగలి కప్పమని అన్నారు. అతని భార్య అలాగే చేసింది. అతను పడుకొని ఉన్నారు. ఆ తరువాత వహీ (ఆకాశవాణి) వచ్చింది.

يا أَيُّهَا الْمُدَّثِّرُ ۝ قُمْ فَأَنذِرْ ۝ وَرَبَّكَ فَكَبِّرْ ۝ (المدثر 1 — 4)

**అనువాదం :** - వస్త్రం కప్పుకొని పడుకున్నవాడా ! లే, లేచి హెచ్చరించు నీ ప్రభువు ఘనతను చాటి చెప్పు

(అల్ ముద్దస్సిర్ 1--4)

మంత్రం మరియు హదీస్ లో పడుకొని ఉన్న వ్యక్తిని లేవమని ఆదేశించిన పద్ధతి ఒకేవిధంగా ఉంది. ఆ సమయంలో మంత్రం లో ఉన్న ఆదేశాలు హదీసులో ఉన్న ఆదేశాలు ఒకే విధంగా ఉన్నాయి. ఇది చాలా ఆశ్చర్యకరమైన విషయం. వివరంగా చూస్తే ఇలా అర్థమవుతుంది.

వేదంలోని మంత్రం :-

1. అల్లాహ అహ్మద్‌ని లేపాడు.
2. లే, అన్ని చోట్ల ప్రజల వద్దకు వెళ్ళు
3. నా స్తోత్రం పఠించు.
4. నేను నీకు సకల అనుగ్రహాలు ప్రసాదించుదును.
5. నిశ్చయంగా నేను ఆధిక్యత గల వాడిని

**ఖుర్‌ఆన్ వాక్యం :-**

1. ఓ కంబలి కప్పుకొని పడుకున్నవాడా !
2. లే, లేచి హెచ్చరించు
3. నీ ప్రభువు గొప్పతనాన్ని పొగుడు నీ దుస్తులు పరిశుభ్రంగా ఉంచు మరియు మాలిన్యానికి దూరంగా ఉండు.
4. అధికంగా పొందాలనే కాంక్షతో ఉపకారం చేయకు.
5. నీ ప్రభువు కొరకు ఓర్పు వహించు.

## పన్నెండవ మంత్రం

ఓ ఆవులూ ! ఇక్కడ ఓ గుర్రాలూ ! ఇక్కడ అభివృద్ధి చెందండి. మరియు పెరగండి ఎందుకంటే పేదల సహాయకుడు మరియు అంతులేని ధనాన్ని దానం చేసేవాడు ఇక్కడ కూర్చున్నాడు.

ఇది ఇస్లామీ ప్రభుత్వ కాలంలోని అభివృద్ధిని వివరిస్తుంది. శతాబ్దాలలో లేని అభివృద్ధి ఖలీఫాల కాలంలో నిరంతరంగా ఉండేది. వీరి కాలంలో కొన్ని సంవత్సరాల్లోనే గొప్ప అభివృద్ధి చెందింది. ఈ మంత్రం రెండవ భాగంలో ప్రవక్త (స) సద్గుణాలు పేర్కొనబడ్డాయి.

(1) పేదల పెన్నిధి (2) ధన సంపదలు దానం చేసేవాడు
అతన్ని గురించి అబూతాలిబ్ అంటున్నారు.

అతను అందమైనవాడు. అతన్ని వర్షం గురించి దుఆ చేయమని అభ్యర్థించటం జరుగుతుంది. అనాధలను ఆదుకునే వాడు, వితంతువుల రక్షకుడు.

నోట్ :- ఈ మంత్రంలో ఆవు అనగా సజ్జనులు, గుర్రాలు అనగా వీరులు, మానవులు అంటే సామాన్య జనులు అనే అర్థాలు కూడా సాధ్యమే. సజ్జనులు తమ



పరిధిలో అభివృద్ధి చెందుతారు. మరియు తమ సద్గుణాల ద్వారా సాఫల్యం పొందుతారు. ఈ విషయాలు కూడా ముహమ్మద్ (స) కాలంలో మరియు అతని ఖలీఫాల కాలంలో జరిగింది.

## పదమూడవ మంత్రము

''కాదు ఓ పరమ ప్రభూ ! ఈ ఆవులు నాశనం కాకూడదు. వాటి కాపరి కూడా నాశన కాకూడదు. మరియు ఓ పరమ ప్రభూ ! వారి శత్రువు మరియు దొంగలు వారిపై ఆధిక్యత సాధించకూడదు''.

ఇది నరాషన్స్ మరియు అతని జాతి కొరకు ఒక ప్రార్థన ఇందులో అల్లాహ్ వారిని రక్షిస్తాడని సూచించబడింది. శత్రువు అంటే సాటి కల్పించేవారు. మరియు దొంగలు అంటే షైతాన్ వారిని ఏ మాత్రం హాని కలిగించలేరు. నిశ్చయంగా అతని ద్వారా వచ్చిన ఈ ధర్మం తన అసలైన స్థితిలో ఉంది. ఇతర ఏ మతాలు తమ అసలైన స్థితి మరియు రూపంలో లేవు. ఇదే విధంగా అతని జాతి సత్యం పై నిలకడగా ఉంటుంది. అయితే దాన్ని నాశనం చేయటానికి విశ్వ ప్రయత్నాలు చేయడం జరిగింది.

## పధ్నాల్గవ మంత్రం

''మేము స్తోత్రం మరియు ఉన్నత గ్రంధం ద్వారా వినయంగా ఒక వీరుని గుణాలను పొగుడుదుము. నీవు సంతోషంగా మా ప్రార్థనలు స్వీకరించు దాని వల్ల మేము ఎన్నడూ నాశనం కాకూడదు లేదా నష్టపోకూడదు.

ఇవి చివరి మంత్రాలు. వీటిలో అతన్ని అనుసరించటంలో, అతని గొప్పతనాన్ని పఠించటంలోనే సాఫల్యం ఉందని సూచించబడింది. అలా కాని పక్షంలో అసఫలత నష్టం వాటిల్లుతుంది. దీన్నే అల్లాహ్ ఈ ఆయత్‌లో ఆదేశించాడు.

وَمَنْ يَبْتَغِ غَيْرَ الإِسلامِ دِينًا فَلَنْ يُقْبَلَ مِنْهُ وَهُوَ فِى الآخِرَةِ مِنَ الخَاسِرِينَ ۞(آل عمران 85)

అనువాదం : ఎవరైనా ఇస్లామ్‌ని కాక మరొక మార్గాన్ని అవలంభించదలిస్తే ఆ మార్గం ఎంత మాత్రం ఆమోదించబడదు అతడు పరలోకంలో విఫలుడౌతాడు, నష్టపోతాడు. (ఆలిఇమ్రాన్ 85)

ఇప్పటి వరకు వేదాల్లోని మంత్రాలను పేర్కోనడం జరిగింది. ఇవి మొత్తం.పద్నాలుగు మంత్రాలు. అధర్వణ వేదంలో 20 వ కాండంలో 127 వ సూక్తిలో పేర్కోనబడ్డాయి. ఈ సూక్తిని కస్తాప్ సూక్తి అని అంటారు. హిందువులు దీన్ని భక్తి శ్రద్ధలతో గౌరవిస్తారు. ధార్మిక సభలందు, శుభకార్యాలందు 17 మంది సాధువులు అందరూ కలిసి దీన్ని చాలా సేపు వరకు పఠిస్తూ ఉంటారు. అంటే వాటిని ఎల్లప్పుడు గుర్తించాలని, మరవకూడదని వారికి ఆదేశించటం జరిగింది.

కస్తాప్ అంటే పొట్ట లోపలి భాగాలు. మంత్రాలు పొట్ట లోపలి భాగాల వలె గుప్తమైనవి మరియు ప్రధానమైనవి. అందువల్ల వీటికి ఈ పేరు పెట్టారు. ఇంకోవిధంగా ఇలాంటి ప్రదేశంలో ఇవన్నీ జరుగును. అని బోధించడం జరిగింది. మక్కా భూగోళానికి నడిబొడ్డు అని మనందరికి తెలుసు. అంటే ఈ మంత్రాలలో ఉన్న విషయాలు ఈ ప్రదేశములో జరుగును.

మక్కాలో ప్రభవించింది ముహమ్మద్ (స) (నరాషన్స్) (రీభ్) అతనికే అల్లాహ్ అనుగ్రహం వల్ల దైవధౌత్య లభించింది.

కస్తాప్ అంటే ఇంకో అర్థం కూడా ఉంది. ''పాపాల నుండి పరిశుద్ధ పరిచేవాడు కష్టాలను దూరం చేసేవాడు. ఈ రెండు ప్రత్యేకతలు ముహమ్మద్ (స) లో ఉండేవి.
**అల్లాహ్ ఆదేశం :-**

يتلوا عليهم آياته ويزكيهم ويعلمهم الكتاب والحكمة (الجمعة 2)



అనువాదం :- ఆ ప్రవక్త వారికి ఆయన వాక్యాలను వినిపిస్తాడు వారి జీవితాలను తీర్చిదిద్దుతాడు. వారికి గ్రంధాన్ని వివేకాన్ని బోధిస్తాడు. (అల్‌జుముఅహ్ 2)

**ఇంకా ఇలా ఆదేశించాడు.**
**అనువాదం :-** వారిపై మోపబడి ఉన్న బరువులను దించుతాడు. వారు బంధింపబడి ఉన్న శృంఖలాలను త్రెంచుతాడు.

అంటే ప్రజలను మూఢాచారాల నుండి విడిపించి జీవిత దుఃఖాలను దూరం చేసి వారిని సుఖపెడతాడు.

ఇంతటితో ఈ విధమైన సూక్తులు ముగుస్తున్నాయి. ఇప్పుడు మేము వివిధ వేదాల్లో నరాషన్స్ గురించి వేరు వేరు శ్లోకాలను మంత్రాలను మీ దృష్టికి తెస్తున్నాము. అన్నిటికంటే పురాతమైనది మరియు మొదటిది అయిన రుగ్వేదం మండలం 1 సూక్తి 13 మంత్రం 3 లో ఈ విధంగా ఉంది.

'नराशंसमिह प्रियमस्मिन्यज्ञ उप ह्वये ।
मधुजिह्वं हविष्कृतम् ।।' —ऋग्वेदसंहिता १।१३।३॥

**అనువాదం :** ఓ ప్రియతమ నరాషన్స్ ! మంచిగా మాట్లాడే మరియు బలిదానం ఇచ్చెవాడా ''నేను నీ బలిదానాల ద్వారా అర్థిస్తున్నాను'' ఈ మంత్రం హిందువుల వద్ద గొప్ప ప్రాముఖ్యత గల మంత్రాల్లో ఒకటి. వాళ్ల పూజా సమయాల్లో దీన్ని పఠిస్తారు. వీటిలో నరాషన్స్ ప్రత్యేకతలు వివరించబడ్డాయి. ఒకటి ప్రియ అంటే గాఢంగా ప్రేమింపబడేవాడు. అతన్ని అందరూ ప్రేమిస్తారు. రెండవది ''మధుహ్'' అంటే తియ్యగా మాట్లాడేవాడు మంచిగా మాట్లాడేవాడు.

ముహమ్మద్ (స) లో ఈ రెండు గుణాలు సంపూర్ణంగా ఉండేవి. ముస్లిములు ముహమ్మద్ (స) ని ప్రేమించినట్లు ఏ జాతీ తమ నాయకున్ని ప్రేమించలేదు. హుదైబియా ఒప్పందంలో ముష్రికుల ప్రతినిధి ఉర్‌వహ్ బిన్ మస్ఊద్ తమ తెగ వారితో ఇలా అంటున్నాడు.

''అల్లాహ్ సాక్షిగా ! నేను మహా మహా రారాజుల వద్దకు వెళ్ళి ఉన్నాను. అల్లాహ్ సాక్షిగా !

అతని అనుచరులు అతన్ని ప్రేమించినట్లు ఏ మహారాజును నేను చూడలేదు. అల్లాహ్ సాక్షి అతను ఉమ్మివేసినా ఎవరో ఒకరు దాన్ని తమ చేతుల్లోకి తీసుకునేవారు మరియు దాన్ని తన ముఖానికి లేదా ఒంటికి పులుముకునే వారు. ఒక విషయాన్ని గురించి ఆజ్ఞాపిస్తే దాన్ని నిర్వర్తించడానికి అందరూ ఒకేసారి పరిగెత్తేవారు. వుజు చేసినపుడు ఆ వుజు చేసిన నీటిని గురించి పోట్లాటకు దిగుతారనిపించేది. అతను ఏదైనా అన్నప్పుడు నిశ్శబ్దంగా వినేవారు. గౌరవిస్తూ తలలు వంచి నిలబడేవారు. (సహీబుఖారీ హదీస్ 2731,2732 ఫత్‌హుల్ బారీ 5/389)

ముహమ్మద్ (స) అనుచరులు అతన్ని గాఢంగా ప్రేమించేవారు తమ తలలు తెగిపోవడం వారికి సమ్మతమే కాని ప్రవక్త (స) కి అతి చిన్న బాధ కలిగినా భరించేవారు కారు. ఉహుద్ యుద్ధం లో ఒక స్త్రీ భర్త సోదరుడు మరియు తండ్రి అమరగతులయ్యారు. ఈ వార్త ఆమెకు అందింది. ఆమె ఇలా ప్రశ్నించింది. ప్రవక్త (స) ఎలా ఉన్నారు ? సురక్షతంగా ఉన్నారని సమాధానమివ్వబడింది. చూపెట్టండి అని అన్నది. చూపెట్టడం జరిగింది. సంతోషం పట్టలేక ఇలా పలికింది.

అతను సజీవంగా (ఇబ్నె హిషామ్ జీవిత చరిత్ర 922) ఇలాంటి సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఈనాడు కూడా అతని జీవిత చరిత్రకు సంబంధించిన గ్రంథాలు అనేకం ఉన్నాయి. ఇన్ని గ్రంథాలు ఇంకే అంశం పై రచించబడలేదు. ఈనాటి ముస్లిం కూడా ఏదైనా భరించగలడు. కాని తన ప్రవక్త (స) గురించి ఒక్క చెడు పదాన్ని కూడా భరించలేడు.

రెండవ ప్రత్యేకత మంచి పలుకులో కూడా ముహమ్మద్ (స) సాటి లేని వారు. ఉమ్మ మాబద్ ఇలా అంటున్నారు. అతని మాటలు తియ్యగా సూటిగా ఉండేవి. అధికంగా మాట్లాడేవారు కారు. అతని మాటలు ముత్యాల్లా ఉండేవి.



(ముస్తద్‌రక్ హాకిమ్ 3/9) అతనికి పరిపూర్ణ వచనాలు సూటిగా మాట్లాడే పద్ధతి ప్రసాదించబడ్డాయి. అతని మాట వినేవాడు స్వీకరించకుండా ఉండలేక పోయేవాడు. ప్రజలు అతని మాటను శ్రద్ధగా వినేవారు. ఇది వ్యక్తిగత విషయం, ఖుర్‌ఆన్ మహిమను గురించి అయితే ఈనాటి వరకూ ప్రజలు వింటూనే ఉన్నారు.
రుగ్వేదంలోనే మండలం 106 వ సూక్తిలో మంత్రం 4 లో ఇలా ఉంది.

'नराशंसं वाजिनं वाजयन्निह क्षयद्वीरं पूषणं सुम्नैरीमहे ।
रथं न दुर्गाद् वसवः सुदानवो विश्वस्मान्नो अंहसो निष्पिपर्तन ॥'
—ऋग्वेद १।१०६।४

**అనువాదం :** మేము మహానుభావుడైన నరాషన్స్ స్తోత్రం చేస్తున్నాము ఓ అనుగ్రహించేవాడా ! మమ్మల్ని పాపాల నుండి పరిశుద్ధపరిచేందుకు మరియు ప్రమాదకర మార్గం నుండి మా రథాన్ని మళ్లించేందుకు తమ ఉద్భవించండి.

ఈ మంత్రంలో నరాషన్స్ ని అతను వచ్చి పాపాల నుండి పరిశుభ్ర పరిచేందుకు అభ్యర్థించబడుతుంది. ముహమ్మద్ (స) ప్రత్యేకతలను పైన వివరించడం జరిగింది. దీనికి తోడు ప్రవక్త (స) ప్రజలను వారి పాపాలపై ప్రాయశ్చిత్తం కోరాలని వాటి నుండి ఆత్మశుద్ధి చేసుకోవాలని వారిని ప్రోత్సహించారు. ప్రజలు తమ వల్ల ఏదైనా పాపం జరిగిన వెంటనే తమను పాపాల నుండి పరిశుభ్రపరచమని విన్నవించుకునేవారు. ఆ విషయంలో వారి ప్రాణం గురించైనా చింతించేవారు కారు. ఒక వేళ శిక్షను వాయిదా వేసినా సంతృప్తి చెందేవారు కారు. చివరికి ప్రాయశ్చిత్తం కొరకు తమ ప్రాణాల్నే వదిలేవారు. కఠిన మార్గాల నుండి రథం దాటవేయడం అంటే జీవితంలో దుఃఖాల నుండి విముక్తి కలిగించటం అన్న మాట. ఈ విషయాన్ని కూడా ముహమ్మద్ (స) సంపూర్ణంగా నిర్వర్తించారు. మూఢాచారాల్లో బంధించబడి ఉన్న ప్రజలను వారి కళ్ళు తెరిపించి విముక్తి కలిగించారు.

ఒక సరళమైన సులభమైన మానవత్వంతో కూడిన పద్ధతిని ప్రవేశపెట్టారు. రుగ్వేదం మండలం 2 సూక్తి 3 మంత్రం 2 లో ఇలా ఉంది.

नराशंस: प्रतिधामान्यञ्जन् तिस्रो दिव: प्रति मह्ना स्वर्चि: ।'

—ऋग्वेद संहित. २।३।२।।

ఇందులో నరాషన్స్ ''స్వర్చీ'' గా పేర్కొనబడింది. ఇది రెండు పదాల మిశ్రమం. ఒకటి ''సూ'' దీని అర్థం. అందచందాలు.

రెండవది ''అర్చీ'' దీని అర్థం కాంతి కిరణాలు వెదజల్లే అందమైనవాడు. ముహమ్మద్ (స) పరిస్థితి కూడా ఇలాగే ఉండేది. అతను అందరికన్నా అందంగా ఉండేవారు. అతని ముఖం పై కాంతి మెరిసేది. అతను మాట్లాడేటప్పుడు అతని నోటి పళ్ళ మధ్య నుండి కాంతి ప్రకాశిస్తూ ఉండేది.

మిగిలి ఉన్న ఇంకో విషయం ''అతను తన కాంతి ద్వారా ఇంటిని కాంతివంతం చేసివేస్తాడు. అన్నది కూడా ముహమ్మద్ (స) కే వర్తిస్తుంది. అతను ఏ ఇంట్లో ప్రవేశించినా అక్కడ కాంతి కురుస్తున్నట్టుగా అనిపించేది. ఇదే కాకుండా అల్లాహ్ అతనికి ఖుర్ఆన్ ప్రసాదించాడు. ఇది కాంతివంతమైన గ్రంథం. ఇందులో సత్యం న్యాయం వెలుగు ఉంది. దీని కాంతి కూడా ఇంటింటా వ్యాపించింది. ఇది ముస్లిం మరియు ముస్లిమేతరుల ఇళ్ళను కాంతివంతం చేసివేసింది. అత్యాచారం తో కూడిన అంధకారాన్ని తొలగించాడు. ఇళ్ళను కాంతివంతం చేయటం అంటే ప్రతి ఇంటా అతని గొప్పతనం గురించి చర్చించబడుతుంది. అతన్ని ప్రశంసించటం జరుగుతుంది. ఇది కూడా ముహమ్మద్ (స) ప్రత్యేకతే ఇది ఇతరలకు వర్తించదు. ఋగ్వేదం మండలం 5 సూక్తి 5లో 2 వ మంత్రంలో ఇలా ఉంది.

नराशंस: सुषूदतीमं यज्ञमदाभ्य: ।
कविर्हि मधुहस्त्य: ।।'

—ऋग्वेद संहिता ५।५।२।।



ఈ మంత్రంలో నరాషన్స్‌ని కవిగా పేర్కొనబడింది. కవి అనేది రెండు పదాల మిశ్రమం. ఒకటి ''క'' ఇది కేవలం అల్లాహ్ కొరకే ఉపయోగించబడుతుంది. రెండవది ''వీ'' ఇది ప్రత్యేక సంబంధాన్ని తెలియజేస్తుంది. అందువల్ల ''కవి'' అల్లాహ్‌తో ప్రత్యేక సంబంధం ఉన్నది వ్యక్తి. అంటే అల్లాహ్ ప్రత్యేక భక్తుడు వేదాల్లో, గ్రామాలలో ఈ వ్యక్తుల గురించి ఉపయోగించబడుతుంది.

1. అల్లాహ్ గురించి సంపూర్ణంగా తెలిసినవాడు.

2. అల్లాహ్ అగోచర విషయాలు తెలిసినవాడు మరియు అతను ప్రజలకు నేర్పినవాడు.

3. అల్లాహ్ జ్ఞానోదయం చేసి దైవదూతల కంటే కూడ ఉన్నతమైనవాడు.

నరాషన్స్‌ని ''కవి'' అని ఎందుకంటారంటే అతనిలో సద్గుణాలన్నీ ఉంటాయి నిజం చెప్పాలంటే ముహమ్మద్ (స)లో సద్గుణాలన్నీ ఉండేవి. అందరికంటే ఎక్కువగా అతనికే అల్లాహ్ గురించి తెలిసి ఉండేది. అతని మనసులోనే అందరికంటే అధికంగా దైవభీతి ఉండేది. అల్లాహ్ అతనికి ఎన్నో అగోచర విషయ జ్ఞానం ప్రసాదించాడు. వాటన్నిటినీ అతను ప్రజలకు బోధించారు. భవిష్యత్తులో జరిగే సంఘటనలు, ప్రపంచంలో జరిగే దైవ పరీక్షలు, ప్రళయం సూచనలు, స్వర్గం నరకం గురించి మొదలైనవన్ని ప్రజలకు తెలియజేసారు. ఇవన్నీ ఈనాటి వరకు ఖుర్ఆన్ హదీసు గ్రంథాల్లో బద్రంగా ఉన్నాయి.

ఇతరులెవ్వరికీ ఇవ్వబడని జ్ఞానసంపద అతనికి ఇవ్వబడింది.

*దీన్ని గురించి కొన్ని విషయాలు క్రింద పొందుపరుస్తున్నాము.*

★ అల్లాహ్ దైవత్వం గురించి, శక్తి సామర్థ్యాల గురించి, గుణగణాల గురించి అతని జ్ఞానాన్ని గురించి ప్రవక్త (స) వివరించినన్ని విషయాలు ఇంకే ప్రవక్త వివరంగా పేర్కొనలేదు.

★ అల్లాహ్ హక్కులు, అతని ప్రార్థనలు, సామీప్యత అతని ప్రీతి పొందే జ్ఞానాన్ని అన్నీ విషయాల్లో వివరించడం జరిగింది.

★ మనోశుద్ధి, సంస్కృతి, ఏకాగ్రత షైతాన్ ప్రేరణల నుండి తన్ను తాను రక్షించుకునే జ్ఞానం.

★ సద్గుణాలు, వినయవిధేయతలు ప్రవర్తన అధికారాల జ్ఞానం.

★ ఆహార విషయాలు, వ్యవహారాలు, మాటలు, చేతలు, సంరక్షణ విషయాల్లో ధర్మసమ్మతం, నిషిద్ధతల యొక్క జ్ఞానం.

★ వంశం, సంఘం మానవ జీవితంలో వ్యవస్థకు సంబంధించిన జ్ఞానం.

★ ఉపాధి నియమాలు, ఉద్యోగం, వ్యాపార, ఆర్థిక వ్యవస్థ పరిశ్రమలు అద్దె, సేవ మొదలైన వాటికి సంభందించిన జ్ఞానం.

★ రాజకీయం, జాతీయ వ్యవహారాలు, అంతర్జాతీయ సంబంధాలు సమస్యలకు సంబంధించిన శాస్త్రాలు (జ్ఞానం)

★ యుద్ధం, ఒప్పందం, కారణాలు, వివాదాలకు సంబంధించిన జ్ఞానం ఇంకా యుద్ధం ఒప్పందం కారాగారం జరిమానా, క్షమాభిక్ష, బానిసత్వం, మరియు మరణశిక్ష, లేదా విడుదల వంటి విషయాలు.

★ న్యాయం, ధర్మం, మానవహక్కులు వాటికి సంబంధించిన విషయాలు.

★ ఈ విశ్వ సృష్టి మరియు దాని అంచనాకు సంబంధించిన జ్ఞానం మానవుని లాభనష్టాలు, సన్మార్గం, అంధకారం మొదలైన వాటి జ్ఞానం.

★ దైవదూతలు, జిన్నులు, షైతానులు మరియు వాటి సృష్టి విషయాలు వాటి నియమాలు, అధికారాలు, ఉద్దేశాలు, ప్రత్యేకతలు వాటి శక్తి, వాటి స్థానం మొదలైన విషయాలు, ఏ ఏ బాధ్యతలు దైవదూతలకు అప్పగించబడ్డాయి.



మరియు షైతానులకు జిన్నులకు అపమార్గం పట్టించటానికి సాటి కల్పించటానికి తిరస్కరించటానికి, కల్లోలం సృష్టించటానికి మొదలైన వాటిని ప్రేరేపించటానికి ఎలాంటి శక్తులు ప్రసాదించబడ్డాయి. వాటి నుండి ఎలా తప్పించుకోవటం వారి బారి నుండి ఎలా కాపాడుకోవటం మొదలైన విషయాల జ్ఞానం.

★ ప్రాచీకాలంలో ఇతర జాతుల పై దైవానుగ్రహాలు, శిక్షల వివరాలు వాటి నుండి గుణపాఠం, నీతులు మొదలైనవి.

★ భవిష్యత్తులో జరగబోయే సంఘటనలు, మార్పులు, వాటి వివరాలు, వాటి కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలు.

★ మానవ సమాజాన్ని అభివృద్ధి పరిచే శాస్త్రాలు, సాంకేతిక పరిజ్ఞానం, వాటి నిబంధనలు, నియమాలు, శాస్త్రాలు.

★ మరణము, మరణానంతర జీవితం, ప్రళయం, ప్రళయం తరువాత మొదలైన వాటికి సంబంధించిన జ్ఞానం. ఇవన్నీ ఒక దానితో ఇంకొకటి పరస్పర సంబంధం ఉంది. వీటిలో పరస్పరం ఎలాంటి బేధమూ లేదు.

وَلَوْ كَانَ مِنْ عِنْدِ غَيْرِ اللَّهِ لَوَجَدُوا فِيهِ اخْتِلَافًا كَثِيرًا

82

ఒక వేళ ఇది అల్లాహ తరపు నుండి కాక ఇతరుల తరపునుండి వచ్చి ఉన్నట్లయితే ఇందులో ఇన్నో పరస్పర విరుద్ధమైన విషయాలు ఉండేది.

ఈ విషయాలన్నీ తప్పనిసరి మరియు ఆచరించ దగ్గవి. 1400 సంవత్సరాల అనుభవం వీటిలో ఎలాంటి పొరపాటు గాని తప్పులు గానీ లేవని రుజువు చేసి వేసింది.

నరాషన్స్ గురించి వేదాల్లో ఉన్న విషయాలు ముగిసాయి. ఈ క్రింద వాటి గురించి కొంత వివరణ ఇవ్వబడుతోంది. వీటి వల్ల ముహమ్మద్ (స) కే ఇవి వర్తిస్తాయనే సత్యం బహిర్గతం అవుతుంది.

1. రాబోయే వానికి ''నరాషన్స్ అనే పేరు ఉంటుంది. దాని అర్థం ''ముహమ్మద్'' అయి ఉంటుంది.

2. అతన్ని ''రీభ్'' అ పేరుతో ఉద్దేశించబడింది. దీని అర్థం కూడా ముహమ్మద్'' అయి ఉంటుంది.

3. ఇంకోచోట ''కారూవ్'' గా ఉద్దేశించబడింది. దీని అర్థం కూడా ''అహ్మద్'' అనే వస్తుంది.

4. అతడు తియ్యగా మాట్లాడేవాడు మంచిగా పలికేవాడు. అతని మాటలు సరైనవిగా సూటిగా ఉంటాయి. మాటల్లో ఎటువంటి హెచ్చుతగ్గులు ఉండవు.

5. అందరికంటే అందంగా ఉంటాడు.

6. గొప్పమార్గ దర్శి, పవిత్ర ప్రవక్త, ఉన్నత వ్యక్తి మరియు ప్రపంచ నాయకునిగా ఉంటాడు. అతడు మానవులందరి వైపు ప్రవక్తగా పంపబడును మరియు అతను అన్నీ జాతుల్లో సుపరిచితుడు అయి ఉంటాడు.

7. ప్రజలను వారి పాపాల నుండి పరిశుద్ధ పరుస్తాడు.

8. అల్లాహ్ అతన్ని అగోచర జ్ఞానం ప్రసాదిస్తాడు. అతడు వాటి గురించి ప్రజలకు బోధిస్తాడు.

9. అతని గురించి చాలా గొప్పగా చర్చించుకోవడం జరుగుతుంది.

10. అతడు వలసపోతాడు.



11. శాంతి స్థాపకుడై ఉంటాడు.

12. అల్లాహ్ అతన్ని 60,090 శత్రువుల మధ్య రక్షణ కల్పిస్తాడు.

13. ఒంటే అతని వాహనముగా ఉంటుంది.

14. అతనికి 12 మంది భార్యలుంటారు.

15. అతని వాహనం వేగంగా పోతుంది. అది ఆకాశాన్ని తాకి నేల పైకి దిగి వస్తుంది. (మేరాజ్ రాత్రి ఇలాగే జరిగింది)

16. అల్లాహ్ అతనికి వంద బంగారు నాణాలు ప్రసాదిస్తాడు. (హబ్షా వలసపోయిన వారి సంఖ్య 100 ఉంది.)

17. 10 హారాలు ప్రసాదిస్తాడు. (10 మందికి స్వర్గ శుభవార్త ఇవ్వబడింది.)

18. మూడు వందల ఉన్నత జాతి గుర్రాలు ప్రసాదిస్తాడు.

19. 10 వేల ఆవులు ప్రసాదిస్తాడు.

20. అతడు నాస్తికులతో, అత్యాచారులతో, పాపాత్ములతో యుద్ధం చేస్తాడు.

21. అతని అనుచరులు దేవుని స్తోత్రం చేసేవారు. నమాజ్ స్థాపించేవారయి ఉంటారు. యుద్ధ సమయాల్లో కూడా స్తోత్రం, నమాజ్ పాటిస్తారు.

22. వారు వీరత్వంతో పోరాడుతారు.

23. యుద్ధ సమయంలో వారి స్త్రీలు, పిల్లలు తమ ఇళ్ళలో సురక్షితంగా ఎటువంటి విచారం లేకుండా ఉంటారు.

24. అతనికి వివేక పూరితమైన గ్రంథం ఇవ్వబడుతుంది. మరియు అది దైవభీతి పరులకు రుజు మార్గం అయి ఉంటుంది. వారు బాణం గురి చేయబడిన దానికి తగిలినట్లు ఆ గ్రంథాన్ని స్వీకరిస్తారు.

ఈ గ్రంథం పై అమలు చేయటం వల్ల సిరిసంపదలు, అధికారం సమృద్ధిగా లభించును. పండ్లచెట్టు పై పిచ్చుకల కిచకిచల వలె ఈ గ్రంథం పఠించబడును. (ఈ ప్రత్యేకతలన్నీ ఖుర్‌ఆన్ లో ఉన్నాయి.)

25. బైతుల్లాహ్ నిర్మాణ సమయంలో ఒక గొప్ప వివేకం బయట పడుతుంది. దాని వల్ల అన్ని వైపులా శాంతి బద్రతలు వ్యాపిస్తాయి. ప్రజలందరూ సంతోషిస్తారు.

26. కాబతుల్లాహ్ ని విగ్రహాల నుండి పరిశుద్ధపరుస్తూ అధికారం హస్తగతం చేసుకున్నప్పుడు అన్ని వైపులా శాంతి భద్రతలను వ్యాపింపజేస్తాడు. దీని వల్ల ప్రజలందరూ సంతోషపడతారు.

27. అతని ప్రభుత్వంలో జీవితం శాంతి సుఖాలతో గడుస్తుంది.

28. ఆ ప్రభుత్వంలో ప్రజలు సత్కార్యాలు, దైవభీతిలో అభివృద్ధి చెందుతారు.

29. అతని సందేశం విత్తనం నుండి పుట్టిన మొలకలా ఉంటుంది. పెరుగుతూ మహావృక్షంలా మారిపోతుంది.

30. వేదం వివరణలో ముద్దస్సిర్ సూరాలో సంఘటన ఒకేవిధంగా ఉంది. ఇది చాలా ఆశ్చర్యకరంగా ఉంది.

31. అనాథలను ఆదుకుంటాడు. వితంతువుల రక్షకుడుగా ఉంటాడు. అంతులేని ధనాన్ని దానం చేస్తాడు. అతని తరువాత కాలంలో మానవులు, జంతువులు అందరూ సుఖంగా ఉంటారు.



32. చివరగా అతని కోసం అతని సంఘం కోసం శత్రువుల బారి నుండి దుర్మార్గుల బారి నుండి రక్షణ కొరకు దుఆ చేయబడింది. ప్రేమ పూర్వకంగా వినయ విధేయతలతో అతన్ని ప్రశంసించబడింది.

ఈ ప్రత్యేకతలు, పరిస్థితులు మహమ్మద్ (స) ఒక్కరికే వర్తిస్తాయి.

అని అనడంలో ఎలాంటి అనుమానం లేదు. మానవ చరిత్రలో ఈ విషయాలు గుణాలు ఇతరువెవ్వరిలో కనబడలేదు. అందువల్ల ఈ శుభవార్తలు, భాష్యాలు ఒక్క ముహమ్మద్ (స) కే వర్తిస్తాయి.

★★★

# వేదాల్లో ప్రవక్త (స) సద్గుణాలు
# జననం నుండి మక్కా విజయం వరకు

హిందువుల గ్రంధాల్లో కల్కి అవతారం గురించి శుభవార్తలు, భాష్యాలు ఉన్నాయి. ఇది హిందువుల వద్ద మహాగొప్ప శుభవార్త. ఇది పరంపరలతో కూడుకున్నది. హిందువులు ఇప్పుడు కూడా కల్కిమూర్తి ప్రభవిస్తాడని ఎదురుచూస్తున్నారు. ఎంతవరకు ఇందులో సత్యం ఉందో గమనిద్దాం. అంటే ఇప్పుడు ఎదురుచూడటం సరేనా లేక ఇందులో తప్పుందా ? కల్కి మూర్తి గురించి ఉన్న భాష్యాలను అర్థం చేసుకోవాలంటే ప్రపంచం పట్ల ఉన్న హిందూ ఆలోచనలను దృష్టిలో ఉంచడం చాలా ముఖ్యం. అందువల్ల దీన్ని గురించి కొంత వివరణ వ్రాస్తున్నాము. ఈ ప్రపంచానికి నాలుగు కాలాలు ఉన్నాయని హిందువులు నమ్ముతారు. వాటి వివరణ ఇలా ఉంది.

ఆ ప్రభుత్వంలో ప్రజలు సత్కార్యాలు, దైవభీతిలో అభివృద్ధి చెందుతారు.

1. <u>సత్యయుగం</u> :- ఇందులో హిందూ నమ్మకాల ప్రకారం ఎలాంటి చింతా, బాధలు, విచారం అనేవి ఉండవు.

2. <u>త్రేతాయుగం</u> :- ఈ కాలంలో లాలస, పిసినారితనం, దుర్గుణాలు ప్రజల్లో ప్రవేశించుట మొదలవుతుంది.

3. <u>ద్వాపర యుగం</u> :- ఈ కాలంలో అల్లర్లు, కల్లోలం చాలా భీకరంగా వ్యాప్తి చెందుతాయి.

4. <u>కలియుగం</u> :-కలి అంటే నల్లది.ఈ కాలంలో అల్లర్లు, ఘర్షణలు, విబేధాలు, అంధకారం, అజ్ఞానం అన్ని వైపులా వ్యాపిస్తాయి.



హిందువులు మూడు యుగాలు గతించాయని ఇప్పుడు మనం నాల్గవ కలియుగంలో ఉన్నామని భావిస్తున్నారు. ఈ యుగం నూహ్ యొక్క తుఫాను సంఘటన నుండి ప్రారంభమైంది. ప్రళయం వరకు ఇది ఉంటుంది. ఎందుకంటే పైన పేర్కొన్న ఆ ప్రవక్త ఈ కాలంలోనే ఉద్భవిస్తాడని మరియు అందరికంటే గొప్పవాడు మరియు అందరికంటే చివరివాడై ఉంటాడు. అందువల్ల కల్కి అవతారం అని అంటారు. 23 మంది గొప్ప గొప్ప ప్రవక్తలు గతించారని ఇంకా ఈ చివరి ప్రవక్త కల్కి అవతారుడే మిగిలి ఉన్నాడని కొన్ని హిందూ గ్రంధాల్లో వివరించి ఉంది.

ఈ ప్రవక్త ఉద్భవించినప్పుడు ప్రపంచమంతా అజ్ఞానాందకారంలో మునిగి ఉంటుంది. ఎటుచూసినా అత్యాచారాలు, హత్యలూ , కల్లోల్లాలు ప్రబలి ఉంటాయి. అందువల్లనే అతనికి కల్కి అవతారం అని అంటారు. ఈ ప్రవక్త మానవులను అంధకారం నుండి తీసి వెలుగులోకి తీసుకువస్తాడు. సమాజంలో వ్యాపించి ఉన్న మాలిన్యాన్ని తీసివేసి మానవ సమాజాన్ని పరిశుభ్ర పరచడానికి నూతన వెలుగు ప్రసాదిస్తాడు. ఈ సంక్షిప్త వివరణ తర్వాత కల్కి అవతారం గురించి ఉన్న భాష్యాలు మరియు అతని ప్రత్యేకతలను గూర్చి తెలియపరుస్తున్నాము.

## కల్కి అవతారం మరియు అతని ప్రత్యేకతలు

పురాణాలు హిందూ ధర్మ గ్రంధాలు, ఇవి మొత్తం 18 ఉన్నాయి. వీటిలో ఒకటి భవిష్య పురాణం, భవిష్య అంటే భాష్యం జరుగుబోయే వాటి గురించి తెలియపర్చుట.ఇందులో జరుగబోయే సంఘటనల గురించి పేర్కొనడం జరిగింది. అందువల్లనే దీన్ని భవిష్య పురాణం అంటారు.

## కల్కి అవతారం పేరు

భవిష్యపురాణం లో ఒక అధ్యయం ప్రతి స్వర్గ పర్వం ఈ అధ్యాయంలో కల్కి మూర్తి కలియుగంలో జన్మిస్తాడని ఉంది. అతని పేరు ''సర్వనామ'' అని ఉంటుంది. నామ అంటే ప్రశంసింపబడేవాడు. ''సర్వ'' అంటే ఇతరుల కంటే అధికంగా అందువల్ల

''సర్వనామ'' అంటే ఇతరుల కంటే అధికంగా ప్రసంశింపబడేవాడు. సరిగ్గా అరబీలో ముహమ్మద్ అన్నా ఇదే అర్థం వస్తుంది. ఇది సంస్కృతంలో ఉంది అది అరబీలో ఉంది. తప్పు ఎటువంటి బేధం లేదు.

## కల్కి మూర్తి తల్లిదండ్రుల పేర్లు

కల్కి పురాణం 2 వ అధ్యాయం 11 వ శ్లోకం లో ఇలా ఉంది.

'सुमत्यां विष्णुयशसा गर्भमाधत्त वैष्णवम्' ।
—कल्कि पुराण, अध्याय २, श्लोक ११

అంటే కల్కిమూర్తి సుమతి అనే స్త్రీకి జన్మిస్తాడు. మరియు అతని తండ్రి పేరు ''విష్ణువేష్'' అని ఉంటుంది.

సుమతి అంటే ''ఆమీనా'' అని అర్థం. విష్ణువేష్ అంటే అబ్దుల్లాహ్ అని అర్థం. ముహమ్మద్(స) తల్లిదండ్రుల పేర్లు ఆమీనా మరియు అబ్దుల్లాహ్ అని అందరికీ తెలిసిందే.

కల్కి పురాణం అధ్యాయం 2 శ్లోకం 4 లో మరియు భగవత పురాణం, స్కంధ 12 అధ్యాయం 2, శ్లోం 18 లో కూడా అతని తండ్రి పేరు విష్ణువేష్ (అబ్దుల్లా) అని పేర్కోనబడింది.

## జనన స్థలం మరియు వంశము

భగవత పురాణం, అధ్యాయం 2 శ్లోకం 18 మరియు కల్కి పురాణం అధ్యాయం 2, శ్లోకం 4 లలో ఇలా ఉంది.

'शम्भलग्राममुख्यस्य ब्राह्मणस्य महात्मनः ।
भवने विष्णुयशसः कल्किः प्रादुर्भविष्यति ॥'
—भागवत पु० १२. २. १८,
'शम्भले विष्णुयशसो गृहे प्रादुर्भवाम्यहम्' ।
—कल्कि० अध्याय २, श्लोक ४



అంటే కల్కి మూర్తి ''షంబల్'' గ్రామంలో విష్ణువేష్ ఇంట్లో బ్రాహ్మణ మహంతుని ఇంట్లో జన్మిస్తాడు.

ఇప్పుడు ఈ శ్లోకాల్లో ఉన్న పదాల గురించి ఆలోచిద్దాం. షంబల్ అంటే శాంతి బధ్రతలు గల గ్రామం లేదా నగరం షంబల్ అంటే శాంతి బధ్రతలు గల నగరం, ప్రపంచం మొత్తం మీద ఈ పేరు ఒక్క మక్కా నగరానికే వర్తిస్తుంది. అందువల్లనే ఖుర్ఆన్ లో దీన్ని శాంతి బధ్రతలు గల నగరం అని పేర్కోనబడింది. ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ కూడా తన భార్యాబిడ్డలను ఇక్కడ విడిచి వెళ్లినపుడు ఈ దుఆ చేసారు.

رب اجْعَلْ هٰذَا الْبَلَدَ آمِنًا (ابراهيم 35)

**అనువాదం :** ప్రభూ ! ఈ నగరాన్ని (అంటే మక్కాను) శాంతి నగరంగా చెయ్యి (ఇబ్రాహీమ్ - 35)
ఇది ఎలాంటి శాంతి నగరం గా మారిదంటే అజ్ఞాన కాలంలో ప్రజలు చిన్న చిన్న విషయాలపై పరస్పరం నరుక్కునేవారు కాని ఇక్కడ తన తండ్రిని చంపిన వాడ్ని చూసినా ఎటువంటి హానీ తలపెట్టేవారు కారు.

విష్ణు అసలు అల్లాహ్ పేర్లలో ఒకటి. హిందువుల్ల షిర్క్ ప్రవేశించినపుడు వాళ్ళు ఆ పేరుతో ఒక దేవతను ఎంచుకున్నారు. వేష్ అంటే దాసుడు మరియు బానిస అని అర్థం. ఈవిధంగా విష్ణువేష్ అంటే అల్లాహ్ దాసుడు అని అర్థం. దీన్ని అరబీలో ''అబ్దుల్లాహ్'' అంటారు. ఈ పేరే వారి తండ్రిగారిది.

బ్రాహ్మణాచార్యులు అంటే ధార్మికవేత్త అని అర్థం. మాక్కాలో పూర్వం ధార్మికవేత్త హాషిమ్ ఉండేవారు. తరువాత ముత్తలిబ్ తరువాత హాషిమ్ మక్కాయీూదులు అబ్దుల్‌ముత్తలిబ్. వీరు ధార్మిక వేత్తగా ఉన్న కాలంలోనే వారి ఇంట్లో అబ్దుల్లాకి ముహమ్మద్ (స) జన్మించారు. సరిగ్గా ఈ వివరాలే శ్లోకాల్లో ఉన్నాయి.

# పుట్టిన తేదీ

కల్కి పురాణం, అధ్యాయం 2, 15 వ శ్లోకంలో ఇలా ఉంది.

द्वादश्यां शुक्लपक्षस्य माधवे माधवे मासि माधवम् : ।
जातो ददृशतुः पुत्रं पितरौ हृष्टमानसौ ॥'
—कल्कि पुराण, द्वितीय अध्याय, १५वां श्लोक ।

అంటే కల్కిమూర్తి వైశాఖ మాసం 12 వ తేదీన జన్మిస్తాడు. అది ఏడవ శతాబ్దం అయి ఉంటుంది. వైశాఖ మాసం హిందువుల వద్ద ప్రాముఖ్యత గలది హిందూ కేలండర్లలో ఈ పేరు తోనే వ్రాయబడుతుంది. హిందూ కేలండర్ల ప్రకారం ప్రవక్త (స) వైశాఖ మాసం 12 వ తేదీ 628 విక్రమార్క ప్రకారం జన్మించారు. ఈ తేదీ అరబీ కేలండర్ ప్రకారం రబీ ఉల్ అవ్వల్ 1 ఏనుగుల వారి సంవత్సరం రెండవ సోమవారం అవుతుంది. ఈ తేదీ హిందూ కేలండర్ మరియు వారి గ్రంథాల ప్రకారం చాలా పవిత్రమైన దినం.

## కల్కిమూర్తి కాలం

రానున్న శ్లోకాల్లో కల్కిమూర్తి గుర్రం మరియు ఒంటె పై స్వారీ చేస్తాడని, కరవాలం ధరిస్తాడని, ధర్మ విరోధులనునాశనం చేస్తాడని ఉంది అంటే యుద్ధాల్లో కరవాలం ఉపయోగించే మరియు స్వారీ కొరకు గుర్రాలు, ఒంటెలు ఉపయోగించే కాలంలో ప్రభవిస్తాడని అర్థం. ఈ కాలం గతించి చాలా కాలం అయిందని అందరికీ తెలుసు. ఇది గుర్రాలు, ఒంటెలకు బదులుగా కార్లు ట్రైన్లు విమానాలపై ప్రయాణం చేసే కాలం. కరవాలం స్థానంలో తుపాకులు తుపాకులు మిసైల్లు ఉపయోగించబడుతున్నాయి. అందువ్ల ఈ కాలంలో మరియు భవిష్యత్తులో అతని గురించి ఎదురు చూచుట శుద్ధ పొరపాటు. అతన్ని గడిచిపోయిన శతాబ్దాల్లోకి వెదకడం మంచిది. అతని ప్రత్యేకతల ద్వారా అతన్ని గుర్తుపెట్టాలి. అయితే ప్రవక్త (స) గుర్రాల, ఒంటెల, కరవాలాల కాలంలో ప్రభవిస్తాడనే సంగతి మాత్రం మరువకూడదు.



## కల్కి మూర్తి తల్లిదండ్రుల మరణము

కల్కిపురాణం భాగవత పురాణం కాండం 12 లో ఇలా ఉంది. ''కల్కిమూర్తి తండ్రి అతను జననానికి ముందే మరణిస్తారు. మరియు తల్లి అతను జన్మించిన కొద్దికాలంలోనే మరణిస్తుంది.

ఈ రెండు విషయాలు ముహమ్మద్ (స) కే వర్తిస్తాయి. ఇతని తండ్రి ఇతని జననానికి ముందే మరణించారు. మరియు ఇతని తల్లి జన్మించిన 6 సంవత్సరాల తర్వాత మరణించారు.

## వివాహము మరియు భార్య

కల్కిమూర్తి సాల్మల్ ద్వీపానికి చెందిన స్త్రీని వివాహం చేసుకుంటారు. ఈ వివాహం అతని చిన్నాన్న మరియు ముగ్గురు సోదరుల ఆధ్వర్యంలో జరిగింది.

ప్రాచీన హిందువులు అరబ్‌ని, ఫలస్తీన్ ''సాల్మల్ ద్వీపంగా'' పేర్కొనేవారు. అరబ్ తప్ప ఇతర భాగాల్లో కల్కి మూర్తి మరియు అతని గుణాలు గలవారెవ్వరూ గతించలేదు. అందువల్ల సాల్మాల ద్వీపం అనగా అరబ్ దేశం అని అర్థం. అరబ్ కి ఖురైషులు నాయకులుగా ఉండేవారు. మరియు ఖదీజా స్త్రీలకు నాయకురాలుగా ఉండేది. అందువల్ల ఈమె మాత్రమే అరబ్ నాయకురాలుగా ఉండేది. మరియు ముహమ్మద్ (స) వివాహం ఈమెతోనే జరిగింది.

పెళ్ళి బాధ్యతను చిన్నాన్న అబూతాలిబ్ నిర్వర్తించారు. అతని చిన్నాన్న కొడుకులు జాఫర్, తాలిబ్, అఖీల్ ఏర్పాట్లన్నీ చేసారు. కల్కిమూర్తి ఒక కొండ గుహలోనికి వెళ్తారు. అక్కడ ఒక దైవదూత వద్ద విద్యనభ్యాసిస్తారు.

''కల్కి మూర్తి ఒక కొండగుహలోనికి వెళ్ళి అక్క డ పరశురాముని వద్ద విద్యనభ్యసించును'' అని కల్కిపురాణంలో వివరించబడింది.

ముహమ్మద్ (స) హిరా కొండ గుహలోనికి వెళ్లి ప్రార్థనలో నిమగ్నమయి ఉండేవారని అందరికీ తెలిసిన విషయమే అక్కడ ఒక రాత్రి అకస్మాత్తుగా జిబ్రీలు దూత అల్లాహ్ వద్ద నుండి ఇలా ''అరబిక్.............'' పఠించు సర్వాన్ని సృష్టించిన నీ ప్రభువు పేరుతో'' సందేశం తీసుకు వచ్చారు. అది అందరికీ తెలిసిందే. ఇలా మొదటిసారిగా విద్యనభ్యసించారు. ఆ తరువాత విధ్యాభ్యాసం జీవితమంతా కొనసాగింది.

హిందువుల్లో పరశురామ్ అనేది ఒక దైవదూత పేరు. ధర్మ వ్యతిరేకులపై నాస్తికులపై దైవశిక్ష పడవేయటం ఇతని ప్రత్యేక బాధ్యత ఈ దైవ దూతనే యూదులు క్రైస్తవులు ముస్లిములు జిబ్రీలు అని అంటారు. జిబ్రీలుకి రూహుల్ ఖుదుస్ అనే ఇంకో పేరు కూడా ఉంది. పరుశురామ్ అనే సంస్కృత పదానికి అర్థం కూడా అదే.

## కల్కి మూర్తి సందేశం, కష్టాలను భరించుట వలసపోవుట తిరిగివచ్చుట, మక్కా విజయం.

కల్కి మూర్తి ధర్మ సందేశాన్ని తన షంబల పట్టణం నుండి ప్రారంభిస్తాడని ఆ పట్టణం అరబ్ దేశంలో ఉందని పేర్కోనబడింది. కాని ఆ పట్టణవాసులు అతన్ని వ్యతిరేకిస్తారని మరియు బాధలకు గురి చేస్తారని ఉంది. అతను తన పట్టణాన్ని వదలి తూర్పు వైపు కొండలతో నిండి ఉన్న ఇంకొక పట్టణానికి వలస పోతాడని, మళ్ళీ కొంత కాలం తరువాత కరవాలం చేతబట్టి తన పట్టణానికి తిరిగి వస్తాడని దాన్ని జయిస్తాడని తరువాత అరబ్ దేశం మొత్తం జయించబడుతుందని కల్కి పురాణంలో ఉంది.

మీరు గమనిస్తే ఈ శుభవార్తలన్నీ ముహమ్మద్ (స) కే వర్తిస్తాయని తెలుస్తుంది. అతను అరబ్ దేశంలో గల అతని పట్టణం నుండి తన సందేశాన్ని ప్రారంభించారు. అక్కడి ప్రజలు అతన్ని వ్యతిరేకించారు. అనేక బాధలకు గురి చేసారు. అప్పుడు నిస్సహాయులై మదీనా వైపు వలసపోయారు. మదీనా మక్కాకు తూర్పున ఉంది.



ఈ పట్టణం కొండలతో నిండి ఉంది. ఇక్కడకు రాగానే మక్కావారు యుద్ధాలు ప్రారంభించారు. దీని ఫలితంగా హిజ్రత్ 8 వ ఏట కరవాలం చేతబట్టి సైన్యంతో మక్కా వైపు వెళ్ళారు. దాన్ని జయించి అక్కడ దైవాజ్ఞాపాలన ఏర్పాటు చేసారు. మక్కా జయించగానే, అరబ్ మొత్తం లొంగిపోయింది. ఆ తరువాత సుమారు ఒక్క సంవత్సరంలోనే అరబ్ మొత్తం అతని ఆధీనంలోనికి వచ్చేసింది.

## బుర్రాఖ్ మరియు మేరాజ్

భాగవత్ పురాణం కాండం 12 అధ్యాయం 2, శ్లోకం 19 లో ఇంకా ఇతర శ్లోకాల్లో ఇలా ఉంది.

''కల్కి మూర్తికి ఒక ఎగిరే గుర్రం ఇవ్వబడుతుంది. అది మెరుపు వేగంగా ఉంటుంది. దానిపై ఎక్కి భూమి మరియు సప్తాకాశాలను పర్యటించి వస్తారు. ఇది ఇస్రా మరియు మేరాజ్ సంఘటనను వివరిస్తుంది. ఈ సందర్భంగా అతనికి ''బుర్రాఖ్'' ఇవ్వబడింది. ఇది గుర్రానికి గాడిదకు మధ్యరకంగా ఉండేది'' కాని వేగంలో మెరుపు కన్నా అధికంగా ఉండేది. ముహమ్మద్ (స) దానిపై కూర్చొని మక్కా ముకర్రమా నుండి బైతుల్ ముఖద్దస్ వరకు ప్రయాణం చేసారు. తరువాత బైతుల్ ముఖద్దస్ నుండి సప్తాకాశాలనూ పర్యటించారు.

ఈ బుర్రాఖ్ వాహనం గురించి అనేక మార్గాలు గుండా వివరాలు ఉన్నాయి. ఎల్లోరా గుహల్లో ఉన్న దేవాలయాల్లో విగ్రహాల్లో ఈ దేవాలయాలు 200 సంవత్సరాల నాటి వని చారిత్రక ఆధారాలు ఉన్నాయి. వాటిలో రంగమహల్ అనబడే దేవాలయంలో ప్రతి అవతారం ముందు దాని వాహనం ఉంది.

10 వ అవతారమైన కల్కి అవతారం ముందు దాని ముఖం లేదు కేవలం రెండు వాహనాలు రాతిపై చెక్కి ఉన్నాయి. అలి బుర్రాఖ్ మాదిరిగా ఉన్నాయి. (వేదాల ధర్మం మరియు ముహమ్మద్ (స) పి /90/91 రచయిత సలాముల్లాహ్ సిద్దీఖీ)

కల్కిమూర్తి కరవాలం ధరిస్తాడు షైతానుల మరియు నాస్తికులతో యుద్ధం చేస్తాడు. ధర్మ వ్యతిరేకుల తలలను నరుకును.

## భాగవత పురాణం లోని ఆస్థానంలోనే ఇలా కూడా ఉంది.

''కల్కిమూర్తి ధర్మ వ్యతిరేకులతో కరవాలం ద్వారా యుద్ధం చేస్తాడు. రారాజుల మరియు అధికారుల రూపంలో ఉన్న అత్యాచారులను శిక్షిస్తాడు.

మీరు కాస్త గమనిస్తే ముహమ్మద్ (స) పట్ల కూడా ఇలాగే జరిగింది. ప్రవక్త (స) ధర్మ వ్యతిరేకులతో కరవాలం చేత బట్టి యుద్ధం చేసారు. వారిని యుద్ధాల్లో ఓడించారు. వారిపై ఆధిక్యత సంపాదించారు. తిరస్కారుల, నాస్తికుల అల్లరి మూకలకు తగిన శాస్త్రి చేసారు. నాయకుల, అధికారుల, రాజులకు వారి సహాయకులతో సహా సత్యాన్ని స్వీకరించి దైవాజ్ఞా విధేయతకై లొంగిపోయేలా చేసారు. ఇది ఇతర ప్రవక్త లెవరికీ లభించలేదు.

## యుద్ధాల్లో దైవదూతల ద్వారా సహాయం

కల్కిపురాణం, అధ్యాయం 2, శ్లోకం 7 లో ఇలా ఉంది.

यात यूयं भुवं देवा: स्वांशावतरणे रत: ।

—कल्कि पुराण, अध्याय २. श्लोक ७ ।

అనగా యుద్ధ సమయంలో దైవదూతల ద్వారా అతనికి సహాయం చేయబడుతుంది.

ఈ సంఘటన కూడా ముహమ్మద్ (స) కే వర్తిస్తుంది. అల్లాహ్ తఆలా బద్ర్ యుద్ధంలో దైవదూతల ద్వారా సహాయం చేసాడు. ఆ తరువాత ఉహుద్ యుద్ధంలో సత్య తిరస్కారులు చుట్టిముట్టి ఉన్నప్పుడు ఇద్దరు దైవదూతలో జిబ్రయిల్, మీకాయీల్, వారి తరుపునుండి ఘోరంగా యుద్ధం చేసారు. ఖందఖ్ యుద్ధంలో దైవదూతల సైన్యం సత్య తిరస్కారులను ఓడించింది. ఆ తరువాత



జిబ్రాయీల్ దూత వచ్చి ప్రవక్త (స) ని బనీ ఖురైజా తో యుద్ధం చేయటానికి మయులు దేరమని ఆదేశించారు. దైవదూతల వర్గం నుండి ముందుకు పోయి భూకంపం సృష్టించారు. హునైన యుద్ధంలో అతని సహాయం కొరకు అనేక దైవదూతల సైన్యాలు రంగ ప్రవేశం చేసాయి.

## నలుగురు ఖలీఫాల సమర్థణ

కల్కిపురాణం అధ్యాయం 2, శ్లోకం 5 లో ఉంది.

'चतुर्भिर्भ्रातृभिर्देव करिष्यामि कलिक्षयम् ।

—कल्कि पुराण, अध्याय २, श्लोक ५ ।

అంటే కల్కిమూర్తి తన నలుగురు సహాయకుల ద్వారా షైతానులను వధిస్తాడు. ముహమ్మద్ (స) యొక్క సందేశ ప్రచారంలో, జిహాద్ లో ఈ నలుగురు ఖలీఫాలు మంత్రులుగా సహాయకులుగా ఉండేవారు.

వారు అబూబకర్, ఉమర్, ఉస్మాన్ మరియు అలీ (ర.అ.) ప్రవక్త (స) చనిపోయిన తరువాత ఈ నలుగురే ఒకరి తరువాత ఒకరు ప్రభుత్వ బాధ్యతలను చేపట్టారు. అబుబకర్ ప్రభుత్వాన్ని చేపట్టి షైతానులను, ధర్మ వ్యతిరేకులను అణగద్రొక్కి ఇస్లాం మరియు ముస్లిములను గౌరవాన్ని ప్రసాదించారు దూరప్రాంతాల వరకు ఇస్లాం గొప్పతనాన్ని తెలుసుకున్నారు. అబుబకర్ ప్రభుత్వం చేపట్టగానే మార్గభ్రష్టులను వధించారు. ఆ తరువత ఫారిస్ మరియు రోమ్ రాజ్యాలతో తలపడ్డారు. ఫలితంగా ఆ రెండు రాజ్యాలలో ఇస్లాం వ్యాప్తికి మార్గం సుగమమయింది. ఆ తరువాత ఉమర్ (ర) ప్రభుత్వ బాధ్యతలను చేపట్టి ఇరాక్, అజమ్ నుండి పారిస్ అధికారాన్ని తొలగించారు. మరియు షామ్, మిస్ర్ నుండి రూమీలను వెడలగట్టారు. ఆ తరువాత ఉస్మాన్ (ర) వచ్చారు. అతను కూడా వీరి లాగే ప్రభుత్వాన్ని నడిపారు. ఆఫ్రికాలో, ఖురాన్‌లో ఇస్లాం జెండాలను పాతారు. వీరి తరువాత అలీ (ర) వచ్చి దేశీయు కల్లోలాలను రూపుమాపారు. ఈ విషయంలో ఏ మాత్రం వెనుకంజ వేయలేదు తన శక్తి నంతా ఉపయోగించారు. రాజకీయ కల్లోల్లాలు, ధార్మిక కల్లోలాలు తలెత్తాయి వాటన్నిటినీ పరిష్కరించి తొలగించారు.

ఏది ఏమైనా ఈ నలుగురు ఖలీఫాలు తమ శక్తి సామర్థ్యాలను నిరంతర కృషి వల్ల సమాజంలో ఉన్న షైతానులను ధర్మ విరోధులను ధర్మ వ్యతిరేకులను ప్రజలను మార్గభ్రష్టులుగా చేస్తున్నవారందరినీ అంతమొందించారు. ఆ వెంటనే ప్రజలు తండోపతండాలుగా ఇస్లాం లో ప్రవేశించసాగారు. ఈధర్మంలో ఎన్నో గొప్పతనాలు ఉన్నాయని దీనివల్ల ఉభయలోకాల సాఫల్యం ఉందని చరిత్రలో ఏనాడు లేని శాంతి బధ్రతలు అభివృద్ధి ప్రజలను సుఖంగా జీవించడాన్ని ప్రపంచం చవి చూసింది. ఈ ధైర్యం ఒక్క ఇస్లాం వల్లే ప్రాప్తమయింది.

## భూలోక అధికారం, నాయకత్వం

భాగవత పురాణం కాండం 12, అధ్యాయం 2 శ్లోకం 19 లో కల్కి మూర్తి ని ''జగత్పతి'' అని పేర్కొనబడింది. అంటే ప్రపంచనాయకుడు అని అంటే ప్రపంచానికంతనికీ ప్రవక్తగా చేసి పంపబడ్డారు. అని అర్థం.

ముహమ్మద్ (స) ప్రపంచానికంతటికీ ప్రవక్తగా పంపబడ్డారు. అందువల్లే ఈనాటి వరకు ప్రపంచ నాయకుడు అని అనబడుతుంది. ప్రపంచానికంతటికీ ప్రవక్తగా పంపబడ్డారు. అందువల్లనే అతను ఎలాంటి బేధం లేకుండా అందరికీ ఇస్లాం సందేశాన్ని తెలియపరిచారు.

ఈ విధంగా ప్రతి జాతి ప్రజలు ఎటువంటి తిరస్కారం లేకుండా అతని సందేశాన్ని స్వీకరించారు. మరియు విశ్వసించారు. అతని ధర్మాన్ని స్వీకరిచిన తరువాత మానవ హక్కులను, స్వతంత్రం, గొప్పతనాన్ని గురించి తెలుసుకున్నారు.

అంతకు ముందు వారికి ఏ మాత్రం వీటి గురించి తెలీదు. దీని మూలంగానే అత్యాచారాలకు, కల్లోలాలకు, పాపాలకు దూరమై గౌరవ మర్యాదల్ని ప్రత్యేకతల్ని పొందసాగారు. మానవత్వం అంటే ఏమిటో తెలుసుకుని ఒక సంపూర్ణ మానవునిగా జీవించసాగారు. ఏ సూత్రాలనైతే తిరస్కరించేవారో వాటిని సంతోషంగ స్వీకరించసాగారు. అందువల్లే ప్రవక్త (స) ఇహపర రెండు లోకాల నాయకులు గా



పరిగణించబడతారు. నేను తీర్పుదినం నాడు మానవులందరికి నాయకునిగా పరిగణించబడతాను ఇందులో ఎటువంటి గర్వము లేదు అని అన్నారు.

## కల్కి మూర్తి అంతిమ దైవప్రవక్త

భాగవత పురాణం మొదటి కాండం అధ్యాయం 3 శ్లోం 25 లో ఇలా ఉంది. మహాప్రవక్తలు 24 మంది ఉన్నారు. కల్కిమూర్తి అంతిమ దైవ ప్రవక్త అతని తరువాత ఏ ప్రవక్త రాడు.

ముహమ్మద్ (స) తప్ప ఇతరులెవ్వరూ అంతిమ దైవప్రవక్తగా, అంతిమ సందేశ హరునిగా రాలేదు.

ప్రవక్త (స) తప్ప ఇతరులెవ్వరూ నేను అంతిమ దైవ ప్రవక్త నని వాదించలేదు. ఆ తరువాత నేను ప్రవక్తనని వాదించినా వారు అసత్యవాదిగా దజ్జాల్‌గా రుజువయ్యారు. అందువల్ల ముహమ్మద్ (స) ఒక్కరే అంతిమ సందేశహరులు.

## కల్కి మూర్తి అందచందాలు

కల్కి మూర్తి గురించి భాగవత పురాణం కాండం 12, అధ్యాయం 2 శ్లోకం 20 లో ఇలా వివరించబడింది.

''అతను ఎంత అందంగా ఉంటాడంటే అందచందాలలో అతనికి ఎవరూ సాటి ఉండరు.

ముహమ్మద్ (స) చాలా అందంగా ఉండేవారు. అతని ముఖం ఎంతో అందంగా కళకళలాడుతూ ఉండేది. అతని ముఖవర్చస్సు ఎంతో అందంగా ఆకర్షణీయంగా వెలుగుతూ లేత ఎరుపులా ఉండేదని హదీసు పుస్తకాల్లో వివరించబడింది. సంతోషసమయంలో అతని ముఖం చందమామలా వెలిగేది.

నుదుటి రేఖలు చెమట వచ్చినపుడు తెల్లని మేఘాల్లా మెరిసేవి దగ్గర్నుండి చూస్తే ఎంతో అందంగా చాలా మంచిగా మాట్లాడేవారు. అతన్ని చూసిన ప్రతి వ్యక్తి అతనికి ముందు లేదా అతని తరువాత అతని లాంటి మనిషిని చూడలేదు. అని భావించేవారు. (బుఖారీ, ముస్లిం, అహ్మద్)

## కల్కిమూర్తి పరిమళ భరిత శరీరం

భాగవత పురాణం కాండం 12, అధ్యాయం 2, శ్లోకం 21 లో ఇలా ఉంది.

'अथ तेषां भविष्यन्ति मनांसि विशदानि वै ।
वासुदेवाङ्गरागातिपुण्यगन्धानिलस्पृशाम् ।'

—भागवतपुराण, द्वादश स्कन्ध, द्वितीय अध्याय, २१ वां श्लोक ।

కల్కిమూర్తి సువాసన గల శరీరం కలిగి ఉంటాడు. అతని శరీరం సువాసన వెదజల్లుతూ ఉంటుంది. అది ప్రజలను ఎంతో సంతోషపరుస్తుంది.

ముహమ్మద్ (స) శరీరం సువాసన వెదజల్లుతూ ఉండేదని సహీ హదీసులో ఉంది. అతని చేతులు పట్టుకున్నా మెత్తగా మరియు అతని శరీరం సువాసన కస్తూరి కన్నా ఎంతో గొప్పగా ఉండేవని అనస్‌బిన్‌మాలిక్ (ర) ఉల్లేఖించారు. (సహీ, బుఖారీ, సహీముస్లిం).

''నేను అతని చేయి పట్టుకొని నా ముఖం పై పెట్టుకున్నా, అతని చేయి మంచు కన్నా చల్లగా మరియు కస్తూరికన్నా సువాసన గలదిగా ఉండేది'' అని అబూజుహైఫా ఉల్లేఖించారు. (సహీబుఖారీ)

జాబిర్ బిన్ సముర్‌హ అనే బాలుడు ఇలా ఉల్లేఖిస్తున్నారు.'' ప్రవక్త (స) నా బుగ్గలపై తన చేయితో నిమిరారు. అప్పుడు అతని చేయి చాలా చల్లగానూ మరియు అతని చేతిని సుగంధ ద్రవ్యాల నుండి తీసినట్టు అంటే చాలా సువాసనగా అనిపించింది. (సహీ ముస్లిం).



అతని చెమట చుక్కలు ముత్యాల్లా ఉండేవి. అని అనస్ బిన్ మాలిక్ ఉల్లేఖించారు. మరియు ఈ చెమట చాలా అమోఘమైన సువాసన కలదిగా ఉండేదని అతని తల్లి ఉమ్మే సులైమ్ ఉల్లేఖించారు. (సహీ ముస్లిం).

అతను ఏ మార్గం నుండైనా వెళ్ళి అతని తరువాత ఆ మార్గం గుండా ఎవరైనా వెళ్తే అతని శరీర సువాసన వల్ల ప్రవక్త (స) ఈ మార్గం గుండా వెళ్ళారని గుర్తించే వారని జాబిర్ (ర) ఉల్లేఖించారు. (ధార్మి 1/23)

## కల్కి మూర్తి సద్గుణాల విలయం

భాగవత పురాణం కాండం 12 అధ్యాయం 2 శ్లోకం 19,20 లో ఇలా ఉంది.

అంటే ప్రపంచ నాయకుడు 8 అమోఘమైన సద్గుణాలు కలిగి ఉంటాడు. అతను ఒక ఎగిరే వేగవంతమైన కీలు గుర్రం పై స్వారీ చేస్తాడు. ఈ గుర్రాన్ని దైవదూతలు అతనికి ఇచ్చెదరు. మరియు అతను కరవాలంతో నాస్తికులను అత్యాచారులను హతమార్చును.

చాలా గొప్ప అందగాడైన ఈ వ్యక్తి వేగవంతమైన గుర్రంపై స్వారీ చేయును. భూమంతా తిరుగును మరియు అధికారుల రూపంలో ఉన్న షైతానులను హతమార్చును.

కల్కి అవతారుడు ఈ క్రింది సద్గుణాలు కలిగి ఉంటాడని ఈ రెండు శ్లోకాల వల్ల విశదమవుతుంది.

★ అతను ప్రపంచ నాయకుడౌతాడు.
★ కరవారం ధరిస్తాడు అంటే యుద్ధం చేస్తాడు.
★ ధర్మ విరోధులను అహంకారులను హతమారుస్తాడు.

★ అతనికి ఒక ప్రత్యేకమైన గుర్రం ఇవ్వబడుతుంది.
(ఈ నాలుగు ప్రత్యేకతలు ప్రవక్త (స) కే చెందినవని పైన పేర్కొనడం జరిగింది.)

★ మరియు అతను 8 అపూర్వ ప్రత్యేక లక్షణాలు కలిగి ఉంటాడు.
ఆ 8 అపూర్వ ప్రత్యేక లక్షణాల గురించి ''మహాభారత్'' లో ఇలా ఉంది.

ఇక్కడ ఈ లక్షణాలను వరుసగా సంక్షిప్తంగా క్రింద పేర్కొనడం జరిగింది.

1. <u>ప్రగ్నా :</u> అంటే అగోచర విషయాలను తెలుసుకొని వాటిని గురించి తెలియజేయుట.

2. <u>కులీనత :</u> ఉన్నత వంశానికి చెందిన వాడై ఉంటాడు.

3. <u>ఇంద్రియ దమన :</u> అంటే తన మనస్సు పై మనో వాంఛలపై అదుపు పట్టుగలవాడు.

4. <u>ష్రుతిజ్ఞాన్ :</u> దైవదౌత్యం, దైవ వాణి పొందినవాడు.

5. <u>పరాక్రమ్ :</u> బలమైన, శక్తివంతమైన శరీరం గల వాడు.

6. <u>భూహుభాషితా :</u> అల్పంగా మాట్లాడేవారు.

7. <u>దాన్ :</u> దానధర్మాలు చేసేవారు.

8. <u>కృతజ్ఞత :</u> వివేకం మరియు ముందు చూపు గలవారు.

హిందూ ధర్మం ప్రకారం కల్కిమూర్తి లో గల అపూర్వమైన ఈ 8 లక్షణాలు పైన పేర్కొనబడ్డాయి. ఇక ముహమ్మద్ (స) లో గల లక్షణాల గురించి ఆలోచిద్దాం.



## 1. అగోచర విషయాలను తెలుసుకొని వాటిని ఇతరులకు తెలియజేయుట.

అల్లాహ్ తఆలా ముహమ్మద్ (స) కి అగోచర విషయాల జ్ఞానం ప్రసాదించినట్లు ఖుర్ఆన్, హదీసులలో సాక్ష్యాధారాలు ఉన్నాయి. వాటిని గురించి ప్రవక్త (స) ఇతరులకు తెలియజేసారు. ఉదా. : ఆకాశం, భూమి, నక్షత్రాల, మరియు పర్వతాల గురిచి, వృక్షాల, జంతువుల, దైవదూతల, ఆత్మ, జిన్నుల, మానవుల, ఆదమ్ మరియు ఇతర మానవుల, అల్లాహ్ అనుగ్రహాల, అల్లాహ్ శిక్షల సంఘటనలు నూహ్ జాతి వారు, ఆద్, సమూద్, లూత్ అయికవారు, మద్యన్‌వారు, ఫిర్ఔన్ మొదలైన రి సంఘటనల వివరాలు మొదలైనవి.

ఇదే విధంగా భవిష్యత్తు లో జరుగబోయే సంఘటనలు ఇందులో కొన్ని అతని జీవితంలో జరిగాయి. కొన్ని మరణానంతరం సంభవించాయి. మరికొన్ని కొంతకాలం తరువాత సంభవించాయి. మరికొన్ని సంఘవించనున్నాయి. ఉదా : రోమ్ విజయం, అవిశ్వాసులపై ముస్లిముల విజయం, ఇతర దేశాలపై విజయం, మహ్దీ ప్రభవించటం, దజ్జాల్ సంచారం, ఏసుప్రవక్త అవతరణ, దజ్జాల్‌నిహతమార్చుట, యాజూజు మజూజ్ ప్రభవించుట తీర్పు దినం చిన్న చిన్న చిహ్నాలు మొదలైనవి. ఇలాంటివెన్నో అగోచర విషయాల జ్ఞానం అల్లాహ్ తఆలా ముహమ్మద్ (స) కి ప్రసాదించాడు వాటిని ప్రవక్త (స) తన అనుచరులకు తెలిపారు.

ఇక్కడ ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. తెలియజేయుం వల్ల తెలిసేది. అగోచర జ్ఞానం కాదు. మీరు దూర ప్రదేశాల్లో ఉన్నప్పుడు మీ ఇంటి గురించి ఫోన్ ద్వారా ఏదైనా వార్త తెలిస్తే అది అగోచర జ్ఞానం కాదు.

<u>**2. ఉన్నత వంశం :**</u> ఈ విషయంలో ఖురైష్ వంశం అరబ్ లో ఉన్నత వంశంగా పేరు గాంచింది. బనూ హాషిమ్ అనేది. ఈ వంశంలో ఉన్నత జాతిగా పేరుగాంచింది. ముహమ్మద్ (స) ఈ బనూహాషిమ్ జాతికి చెందినవారు.

## 3. మనస్సు పై అదుపు, అధీనం :

మనిషి పాపాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి. ధనం విషయంలో నిజాయితీగా ఉండాలి. శతృవు తన ఆధీనంలో ఉన్నా ప్రతీకారం తీర్చుకోడానికి బదులు అతన్ని క్షమించాలి. కల్లోలాన్ని వ్యాపింపజేసే పరిస్థితులు ఏర్పడినా వాటి పై శక్తి ఉన్నప్పటికీ మంచి గుణాలను అలవరుచుకోవాలి. ఒకసారి ముహమ్మద్ (స) పై దృష్టి సారించండి. అతను తన మనస్సు పై, తన అవసరాలపై అన్నిటికంటే ఎక్కువగా కంట్రోల్ ఉంచేవారు. సమాజంలో అన్ని వైపులా ప్రేరేపించే శక్తులు ఉండేవి. ఏ ఆటంకం ఉండేది కాదు. కాని అతను ఎలాంటి చెడు కార్యం వైపు కన్నెత్తి కూడా చూడలేదు. అతను అనేక బాధలకు కష్టాలకు గురయ్యారు తరువాత ప్రతీకారం తీర్చుకునే శక్తి లభించినప్పటికీ తన కోసం ఎవరితోనూ ప్రతీకారం తీర్చుకోలేదు. అతను గొప్ప పరిశుభ్రమైన కలంకం లేని ఉన్నత స్థానం లో ఉండేవారు. ప్రతి చెడు కార్యానికి పాపానికి దూరంగా ఉండేవారు. తన అనుచరులకు కూడా దీన్ని గురించే భోదించేవారు.

పైహాల్వాన్ అంటే కుస్తీలో గెలిచేవాడు కాదని కోపం సమయంలో మనో నిగ్రహం పాటించేవాడే పైల్వాన్ అని అన్నారు. (సహీబుఖారీ)

ఇంకా ఇలా అన్నారు. ''ఎవరైతే తమ పేదాల మధ్య ఉన్నదాన్ని ఊరువుల మధ్య ఉన్నదాన్ని కాపాడుకునే భాధ్యత తీసుకుంటారో వారికి స్వర్గం లభింపజేసే పూచీ నాది '''

## 4. దైవ దౌత్యం, దైవవాణి లభించుట.

ఈ విషయంలో కూడా ప్రవక్త (స) కి ఎవరూ సాటి లేరు. మక్కా లో రుకానా బిన్ అబ్దియజీద్ అనే ఒక పైల్వాన్ ఉండేవాడు. అతని కాలంలో అతనొక్కడ పైల్వాన్ గా చెలామణి అయ్యేవాడు. మహాబలశాలులు కూడా అతన్ని ఎదుర్కోలేకపోయేవారు. అతను ముహమ్మద్ (స) తో ''నన్ను ఓడిస్తే నేను ముస్లిమ్ అయిపోతానని'' ఛాలెంజ్



చేసాడు. ప్రవక్త (స) అతన్ని ఒకటి కాదు మూడు సార్లు ఓడించారు. వెంటనే అతను ఇస్లాం స్వీకరించాడు.

ప్రవక్త (స) 60 సం. ల వయస్సులో ఉన్నా గొప్ప గొప్ప వీరులను ఎదుర్కొనేవారు. గుర్రపు స్వారీ లో కూడా అందరికన్నా వేగంగా వెళ్ళేవారు. చాలా దూరం ప్రయాణం చేసేవారు కాని అలసట చెందేవారు కారు.

## 6. తక్కువగా మాట్లాడేవారు :

ముహమ్మద్ (స) చాలా అల్పంగా మాట్లాడేవారు. మౌనంగా ఉండేవారు. అనవసరంగా మాట్లాడేవారు కారు. సహచరులను కూడా అనవసరంగా మాట్లాడకూడదని భోదించేవారు. ఇలా భోదించేవారు.'' తక్కువగా మాట్లాడటమే ఒక ముస్లిం యొక్క గొప్పతనం. (ముస్నద్ అస్ముద్).

అల్లాహ ధ్యానం తప్ప అధికంగా మాట్లాడకండి. ఎందుకంటే అల్లాహ ధ్యానం తప్ప అధికంగా మాట్లాడటం మనస్సును కఠోరంగా మారుస్తుంది. మరియు కఠోర మనస్కులు అల్లాహకు దూరంగా ఉంటారు. (జామేతిర్మిజీ)

## 7. ధానధర్మాలు

దానధర్మాల్లో ముహమ్మద్ (స) అందరికంటే గొప్పవారు. దాన ధర్మాల్లో, విశాల హృదయంలో మానవ చరిత్ర లో ఇతనికి సాటి ఎవరూ లేరు. ఉన్నదంతా దాన ధర్మాలు చేసేవారు. ఇంకా ఒక వేళ ఉహుద్ కొండంత బంగారం దొరికినా మూడు రాత్రుల కంటే ఎక్కువ నా వద్ద ఉండటం నాకు ఏ మాత్రం ఇష్టం లేదు. ఒక వేళ మిగిలితే రెండు దీనార్లు అప్పులు చెల్లించడానికి మాత్రమే అని అనేవారు. (బుఖారీ)

**8. వివేకం మరియు దూరదృష్టి**

దీని అర్థం ఏమిటంటే ఎలాంటి ముందడుగు వేసినా దాని అంతం మరియు ఫలితం పై దృష్టి కేంద్రీకరించాలి. ముహమ్మద్ (స) ఆదర్శ జీవితంలోని వ్యవహారాలన్నింటిలో దూరదృష్టి మరియు వివేకం కనబడతాయి.

అతని జీవితమంతా అపాయాలతో నిండి ఉండేది. సందేశ ప్రచారం, మంచి కొరకు పాటు పడటం యుద్ధం, ఒప్పందం, చర్చలు, సైన్యం మొదలైన వన్నీ వివేకవంతంగా ఉండేవి. జీవితంలోని వివిధ రంగాలలో ప్రజలతో వ్యక్తిగతంగా సామూహికంగా ప్రవర్తించేవారు. కాని ఏ విషయంలోనూ అతని వల్ల పొరపాటు జరగలేదు. మహిమ (మొజిజా) గా సాఫల్యం ప్రాప్తమయ్యేది. ఇంతకన్నా వివేకం దూరదృష్టి ఇంకేం కాగలదు.

## కల్కి మూర్తి ప్రత్యేకతలు

హిందూ గ్రంథాల్లో కల్కి మూర్తి యొక్క ఆ ఎనిమిది అపూర్వ లక్షణాలు ముహమ్మద్ (స) లో సంపూర్ణంగా ఉండేవి. ఇవే కాక హిందూ గ్రంథాల్లో ఉన్న ఇతర కల్కిమూర్తి లక్షణాలన్నీ ముహమ్మద్ (స) లో సంపూర్ణంగా ఉండేవి. ఈ లక్షణాలు ఇతర ఏ ప్రవక్తలోనూ ఉండేవి కావు. అందువల్ల కల్కి మూర్తి అంటే ముహమ్మద్ (స) మాత్రమేనని నిస్సంకోచంగా చెప్పగలము. ఈ ప్రత్యేకతలను ఇంకోసారి మీ ముందు పెడుతున్నాము:

1. కల్కిమూర్తి పేరు ''సర్వనామ'' అని ఉంటుంది. సర్వనామ అంటే ముహమ్మద్ (స) అని అర్థం.
2. అతని తండ్రి పేరు ''విష్ణువేష్'' అని ఉంటుంది. దాని అర్థం అబ్దుల్లాహ్ అని అవుతుంది.
3. అతని తల్లి పేరు ''సుమతి'' అని ఉంటుంది. దాని అర్థం ఆమీనా అని అవుతుంది.



4. అతడు ''షంబల్ గ్రామం'' లో జన్మించును. దీని అర్థం'' బలదుల్ ఆమీన్'' శాంతి నగరం అంటే మక్కా అని అర్థం.
5. ఈ షంబల్ గ్రామం సాల్మల్ ద్వీపంలో ఉంటుంది. దిసాల్మల్ ద్వీపం అంటే అరబ్ దేశం అని అర్థం.
6. అతడు అక్కడి ధార్మిక పురోహితుల ఇంట్లో జన్మిస్తాడు. ముహమ్మద్ (స) అబ్దుల్ ముత్తలిబ్ ధార్మిక పురోహితుల ఇంట్లో జన్మించారు.)
7. అతడు 7 వ శతాబ్ద వైశాఖ మాసం 12 వ తేదీన జన్మిస్తాడు. ముహమ్మద్ (స) సరిగ్గా ఇదే తేదీన జన్మించారు.
8. అతని తండ్రి అతను జన్మించడానికి ముందు చనిపోతారు. మరియు తల్లి అతను జన్మించిన కొంత కాలానికి చనిపోతుంది. (ముహమ్మద్ (స) తల్లిదండ్రులు కూడా సరిగ్గా ఇలాగే చనిపోయారు.)
9. అతడు సాల్మల్ ద్వీపంలో ఒక స్త్రీతో వివాహం చేసుకుంటాడు. ముహమ్మద్ (స) భార్య కూడా అరబ్ స్త్రీల నాయకురాలుగా ఉండేది.
10. అతను ఒక కొండ గుహలోనికి వెళ్ళి పరశురామ్ వద్ద విద్యాభ్యాసం పొందుతాడు. ముహమ్మద్ (స) హిరా కొండగుహలో ప్రార్థన చేసేవారు. అక్కడే జిబ్రయీల్ (అ) నుండి దైవ వాణి లభించింది. హిందువుల వద్ద జిబ్రయీల్ అంటే పరశురామ్ అని అర్థం.
11. ఇతడు ఒంటెల గుర్రాల మరియు కరవాలాల కాలంలో ప్రభవించబడతాడు.

12. అతనికి అల్లాహ్ వద్ద నుండి పిలుపు వచ్చింది. దానిపై అతని పట్టణవాసులు అతన్ని పీడించారు. అప్పుడు అతడు తన పట్టణాన్ని వదలి తూర్పున కొండలతో బండలతో నిండి ఉన్న వేరే పట్టణానికి వలసపోతాడు. తిరిగి వచ్చి తన పట్టణాన్ని కరవాలంతో జయిస్తాడు. (ఇవన్నీ ముహమ్మద్ (స) తో జరిగినవే)

13. అతనికి ఒక ఎగిరే కీలు గుర్రం ఇవ్వబడుతుంది దానిపై అతడు భూమ్యాకాశాలను చుట్టివస్తాడు. (ముహమ్మద్ (స) మేరాజ్ రాత్రి బుర్రాఖ్ ఇవ్వబడింది. మక్కా నుండి బైతుల్ ముఖద్దస్ అక్కడి నుండి ఆకాశాల వైపు ప్రయాణం అయ్యారు.)

14. అతడు పోరాడుతాడు. కరవాలంతో యుద్ధం చేస్తాడు. (ముహమ్మద్ (స) పోరాడారు మరియు కరవాలం తో యుద్ధం చేసారు.)

15. అతడు షైతానులతో పోరాడుతాడు మరియు ధర్మవిరోధులను హతమారుస్తాడు. (ముహమ్మద్ (స) చేసింది ఇదే).

16. అల్లాహ్ తఆలా యుద్ధంలో దైవదూతల ద్వారా అతనికి సహాయం చేస్తాడు. (అల్లాహ్ అనేక యుద్ధాల్లో దైవదూతల ద్వారా సహాయం చేసాడు)

17. అతనికి నలుగురు ప్రతినిధులు ఉంటారు. సందేశ ప్రచారం లో శత్రువులను హతమార్చటంలో అతనికి సహాయం చేస్తారు. (ముహమ్మద్ (స) కి నలుగురు సహాయకులు ఉండేవారు వారు ఈ పని చేసారు)

18. అతడు ప్రపంచ నాయకుడౌతాడు (ముహమ్మద్ (స) ఇహ పరలోకాల్లో రెండు చోట్ల నాయకులయ్యారు.)



19. అతడు అంతిమ దైవ ప్రవక్తగా ప్రభవింపబడతాడు. (ముహమ్మద్ (స) కూడా అంతిమ దైవప్రవక్తగా ప్రభవింపబడ్డారు.)

20. అతడు అందరికంటే అందంగా ఉంటాడు. (ముహమ్మద్ (స) ఇలాగే ఉండేవారు.)

21. అతడు 8 అపూర్వ లక్షణాలు కలిగి ఉంటాడు.
(వాటిని గురించి పైన తెలుసుకున్నాం)
ఈ విధంగా కల్కి మూర్తి గురించి శుభవార్తలు, భాష్యాలు మరియు అతని గుణాలు, ప్రత్యేకతలు, హిందూ మత గ్రంధాల్లో వివరంగా ఉన్నాయి. మీరు వాటిని చదవండి. అనేక సార్లు చదవండి. ఆలోచించండి. కల్కి మూర్తి అంటే ముహమ్మద్ (స) తప్ప ఇంకొకరు కాగలరా ? ఈ కాలంలో కూడా కల్కి మూర్తి వస్తాడని ఎదురుచూడటం ధర్మమా ? మనం సత్యాన్ని ఎందుకు స్వీకరించ కూడదు. ? మీరు హిందూవులే అయితే మీ గ్రంథం ఆదేశించిన సత్యం మరియు ధర్మం ఇదే, సత్యాన్ని స్వీకరించి ఇహ పరలోకాల్లో సాఫల్యం పొందటమే మన లక్ష్యం కావాలి.

★★★★ సమాప్తం ★★★